TGTEL/25/A0880

# నమస్తే భారత్

తెలుగు దినపత్రిక

NAMASTHE BHARAT TELUGU DAILY

మల్కాజిగిరి | సంపుటి : 01 | సంచిక : 10 | ఎడిటర్ : కందాడి మహేందర్ రెడ్డి | గురువారం, జూన్,11, 2026 | పేజీలు : 8 | వెల : రూ.4/-

న్యాయమిత్ర న్యూస్ దినపత్రిక

నమస్తే భారత్ తెలుగు దినపత్రిక NAMASTHE BHARAT TELUGU DAILY

మన సమాజంలో జరుగుతున్న న్యాయపరమైన, చట్టపరమైన మరియు సామాజిక సమస్యలపై సందేహాలు మరియు పరిష్కారం కొరకు ఒక నిబద్ధతతో కూడిన సంబంధిత సమస్యలకు అనుభవజ్ఞులైన న్యాయనిపుణుల సహకారంతో పరిష్కార వేదికగా నమస్తే భారత్ మరియు న్యాయమిత్ర వేదికగా నిలుస్తుంది.. అలాగే ప్రభుత్వ విభాగంలో నేలకొనియున్న అన్ని సమస్యలకు పరిష్కార మార్గం చూపుతుంది. మీకు మరియు మీ చుట్టు పక్కల వారి హక్కుల ఉల్లంఘనను, మీకు జరిగిన అన్యాయం గురించి ఫిర్యాదులను మరియు వాటికీ సంబందిచిన సమాచారని, సాక్షాలతో మాకు తెలియపరచగలరు.. ..ఎడిటర్ డెస్క్ 94916 23567

## రాజ్యాంగాన్ని ఖూనీ చేస్తోన్న బీజేపీ

**- రాజ్యసభ నామినేషన్ రద్దుపై మీనాక్షి నటరాజన్ ఆగ్రహం..**

**- ప్రజాస్వామ్యంపై దాడి జరుగుతోందని కాంగ్రెస్ ఆరోపణ..**



**న్యూఢిల్లీ,జూన్, 10:** మధ్యప్రదేశ్ రాజ్యసభ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీకి ఎదురుదెబ్బ తగిలిన వేళ, తన నామినేషన్ తిరస్కరణపై కాంగ్రెస్ నేత మీనాక్షి నటరాజన్ తొలిసారి స్పందించారు.. తన నామినేషన్ రద్దు నిర్ణయం బీజేపీ అసలు ఉద్దేశాలు, విధానాలను ప్రజల ముందుకు తీసుకువచ్చిందని ఆమె ఆరోపించారు. మీడియాతో మాట్లాడిన మీనాక్షి నటరాజన్, అవసరమైన సంఖ్యాబలం లేకపోయినా బీజేపీ మూడో అభ్యర్థిని బరిలోకి దింపినప్పుడే వారి రాజకీయ వ్యూహం స్పష్టమైందన్నారు. బీజేపీ తమ అభ్యర్థిని ఎమ్మెల్యే కాకపోయినా బరిలోకి దింపిందని, అప్పుడే రాజ్యాంగ విలువలను తుంగలో తొక్కే రాజకీయాలు జరుగుతున్నాయని అర్థమైందని మీనాక్షి పేర్కొన్నారు. ఈ నిర్ణయం ద్వారా బీజేపీ విధానాలు బహిర్గతమయ్యాయని, ఇప్పుడు ప్రశ్న ప్రజాస్వామ్యం గెలుస్తుందా లేదాఅన్నదేనని వ్యాఖ్యానించారు."ఇది కేవలం ఒక రాజ్యసభ సీటు లేదా ఒక అభ్యర్థి గురించి మాత్రమే కాదు. దేశ ప్రజాస్వామ్య భవిష్యత్తు, భారత సమాఖ్య వ్యవస్థ, దేశ ఆలోచన('ఐడియా ఆఫ్ ఇండియా') కోసం జరుగుతున్న పెద్ద పోరాటం లో భాగం. ఒకే పార్టీ పాలన, నియంతృత్వ ధోరణులను తీసుకురావాలనే ప్రయత్నం జరుగుతోంది" అని ఆమె ఆరోపించారు.

## 4,399 రోజులు పూర్తి..

### ప్రధానిగా మోడీ కొత్త చరిత్ర



భారతదేశ రాజకీయ చరిత్రలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఒక అరుదైన చారిత్రాత్మక మైలురాయిని అధిగమించారు. దేశంలో అత్యధిక కాలం పాటు నిరంతరాయంగా సేవలు అందించిన 'ఎన్నికైన' ప్రధానమంత్రిగా ఆయన సరికొత్త రికార్డు సృష్టించారు. ప్రధానిగా 4,399 రోజులు పూర్తి చేసుకున్న నరేంద్ర మోడీ, దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ పేరిట ఉన్న సుదీర్ఘ కాల పరిమితి రికార్డును దాటేశారు.



- చారిత్రాత్మక మైలురాయిని అధిగమించిన ప్రధాని నరేంద్ర మోడీ
- ప్రధానిగా నెహ్రూ రికార్డును బ్రేక్ చేసిన మోడీ
- 12 ఏళ్ల పాలనపై కేంద్ర కేబినెట్ ప్రత్యేక తీర్మానం
- పేదల సంక్షేమం నుంచి చంద్రయాన్ వరకు విజయాల ప్రస్తావన
- 'వికసిత్ భారత్ 2047' లక్ష్యంపై కేబినెట్ పూర్తి విశ్వాసం

**హైదరాబాద్,జూన్, 10:** మోడీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం విజయ వంతంగా 12 ఏళ్లు పూర్తి చేసుకున్న ఈ సందర్భాన్ని పురస్కరించుకుని కేంద్ర మంత్రివర్గం (కేబినెట్) ప్రత్యేకంగా సమావేశమై ప్రధానికి ఘనంగా అభినందనలు తెలిపింది. దేశ ప్రజలు ఆయనపై ఉంచిన అపారమైన విశ్వాసానికి, ఆశీర్వాదాలకే ఈ ఘనత నిదర్శనమని కేబినెట్ కొనియాడింది. తనను తాను "ప్రధాన సేవక్"గా భావిస్తూ దేశ సేవకే అంకితమైన మోడీ నాయకత్వంలో భారతదేశం సరికొత్త పుంతలు తొక్కిందని కేంద్ర మంత్రులు ప్రశంసించారు. గడిచిన 12 ఏళ్ల పాలనలో పేదల సంక్షేమాన్నే కేంద్రబిందువుగా చేసుకుని మోడీ ప్రభుత్వం ముందుకు సాగిందని కేంద్ర కేబినెట్ ఈ సందర్భంగా గుర్తుచేసింది. దేశంలోని కోట్లాది మంది పేదలకు పక్కా ఇళ్లు, విద్యుత్, గ్యాస్, తాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యాలను కల్పించడమే కాకుండా 80 కోట్ల మందికి ఉచిత రేషన్, 60 కోట్ల మందికి ఆరోగ్య భద్రతను కల్పించినట్లు పేర్కొంది. ప్రజలు పేదరికం నుంచి బయటపడే అవకాశం లభించిందని తెలిపింది. స్టార్టప్‌లు, డిజిటల్ ఆర్థిక వ్యవస్థకు ప్రభుత్వం అపూర్వమైన ప్రోత్సాహాన్ని అందించిందని, చంద్రయాన్ విజయంతో భారత శాస్త్ర సాంకేతిక సామర్థ్యం ప్రపంచ వేదికపై మెరిసిందని కేబినెట్ కొనియాడింది.

**మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ రద్దు..**

## నేడు ఏఐసీసీ అత్యవసర సమావేశం!



**న్యూఢిల్లీ,జూన్,10:** కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అధ్యక్షతన ఏఐసీసీ అత్యవసరంగా సమావేశమవుతోంది. జూన్ 11న ఢిల్లీలోని ఇందిరా భవన్‌లో ఉదయం 11.30 గంటలకు ఈ సమావేశం జరుగనుంది. పార్టీ ప్రధాన కార్యదర్శులు, ఇన్‌చార్జులు, పీసీసీ అధ్యక్షులు తప్పనిసరిగా ఈ సమావేశానికి హాజరుకావాలని పార్టీ అధిష్ఠానం ఆదేశించింది. ఈ మేరకు పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఒక ప్రకటన విడుదల చేశారు.ఏఐసీసీ అత్యవసర సమావేశం ప్రధాన ఎజెండా ఏమిటనేది పార్టీ అధిష్ఠానం ఆ సర్క్యులర్‌లో పేర్కొనలేదు. అయితే మధ్యప్రదేశ్‌లో మీనాక్షి నటరాజన్ రాజ్యసభ్య నామినేషన్‌ను రిటర్నింగ్ అధికారి తోసిపుచ్చిన అంశం ప్రధానంగా ఈ సమావేశంలో చర్చకు రానుందని, దీనికి సంబంధించి భవిష్యత్ కార్యచరణపై సమావేశంలో చర్చించనున్నారని తెలుస్తోంది.మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేష న్‌ను ఎన్నికల అధికారులు తిరస్కరించడంతో కాంగ్రెస్ ప్రతినిధి బృందం ప్రధాన ఎన్నికల కమిషనర్‌కు బుధవారంనాడు కలిసి ఫిర్యాదు చేసింది. తక్షణం చర్యలు తీసుకోవాలని కోరింది. ఇది ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసే చర్యని ఆరోపించింది.

## ఇది చరిత్రలో నిలిచిపోయే రోజు



- ఫ్యూచర్ సిటీ ప్రధాన కార్యాలయాన్ని ప్రారంభించనున్న రేవంత్
- ఆధునిక భారతదేశానికి నూతన నగరంగా ఫ్యూచర్ సిటీ నిలవబోతోందని వ్యాఖ్య
- ప్రపంచంలోని గొప్ప నగరాల్లో ఒకటిగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్న సీఎం..

**హైదరాబాద్,జూన్,10:** **తెలంగాణచరిత్రలో ఒక సరికొత్త మైలురా యి లిఖించబడబోతోంది. హైదరాబాద్ ఖ్యాతిని ప్రపంచస్థాయికి తీసుకెళ్లే 'భారత్ ఫ్యూచర్ సిటీ'కల సాకారమయ్యేందుకు తొలి అడుగు పడింది. ఎంతో ప్రతిష్ఠాత్మకంగా భావి స్తున్న ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ ప్రధాన కార్యాలయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు సాయంత్రం అధికారికంగా ప్రారంభించనున్నారు.** ఈ భవన ప్రారంభోత్సవం అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో సీఎం ప్రసంగించనున్నారు. ఈ చారిత్రాత్మక సందర్భంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందిస్తూ.. "ఇది చరిత్రలో నిలిచిపోయే రోజు. ఆధునిక భారతదేశానికి నూతన నగరంగా ఈ భారత్ ఫ్యూచర్ సిటీ నిలవబోతోంది" అని అత్యంత ఆత్మవిశ్వాసం వ్యక్తం చేశారు. ఈ అథారిటీ భవనాన్ని కేవలం 6 నెలల రికార్డు సమయంలోనే నిర్మించి పూర్తి చేయడం విశేషం. దాదాపు రూ.20 కోట్ల వ్యయంతో, 15 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ అత్యాధునిక భవనాన్ని అద్భుతంగా తీర్చిదిద్దారు. ప్రణాళిక, సాంకేతికత, సుస్థిర అభివృద్ధికి ఈ ఫ్యూచర్ సిటీ ఒక నిలువెత్తు ప్రతీకగా మారబోతోందని సీఎం వెల్లడించారు. ఈ ప్రాజెక్ట్‌లోని మరో విశేషం ఏంటంటే.. ఈ భవనం ప్రారంభం కాకముందే ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ నుండి 'నెట్ జీరో' భవనంగా గుర్తింపు పొందింది. అంటే పర్యావరణానికి ఎలాంటి హాని చేయకుండా, సహజ వనరుల వినియోగంతో ఈ కార్యాలయాన్ని రూపొందించారు.

## ప్రైవేట్ కేసును అడ్డం పెట్టుకొని కుట్ర

**మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణపై ఎంపీ చామల**

**కుట్రపూరితంగా నామినేషన్ రిజెక్ట్ చేశారన్న చామల**

**కాంగ్రెస్‌ను రేసు నుంచి తప్పించేందుకు ముందు నుంచే బీజేపీ స్కెచ్ వేసిందని విమర్శ**



**హైదరాబాద్,జూన్,10:** మధ్యప్రదేశ్ రాజ్యసభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి మీనాక్షి నటరాజన్ నామినేషన్‌ను ఎన్నికల అధికారులు తిరస్కరించడంపై రాజకీయ రగడ ముదురుతోంది. ఈ వ్యవహారంపై కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఒక చిన్న ప్రైవేట్ కేసును అడ్డం పెట్టుకొని, కావాలనే కుట్రపూరితంగా మీనాక్షి నటరాజన్ నామినేషన్‌ను రిజెక్ట్ చేశారని ఆయన విమర్శించారు. బీఎన్ఎస్ యాక్ట్ 230 ప్రకారం ఫామ్ 26 సబ్మిట్ చేయాల్సిన అవసరం లేదని...చట్టాలను తుంగలో తొక్కి బీజేపీ ఈ చర్యలకు పాల్పడుతోందని ఎంపీ స్పష్టం చేశారు. కేంద్ర దర్యాప్తు సంస్థలైన ఈడీ, సీబీఐలతో పాటు ఎన్నికల సంఘాన్ని కూడా అడ్డం పెట్టుకొని... బీజేపీ ఈ ఎన్నికలను తమ ఖాతాలో వేసుకోవాలని చూస్తోందని చామల ఆరోపించారు. "మధ్యప్రదేశ్‌లో బలబలాల ప్రకారం బీజేపీకి రెండు రాజ్యసభ సీట్లు, కాంగ్రెస్‌కు ఒక సీటు వచ్చే అవకాశం ఉంది. అలాంటప్పుడు మూడో అభ్యర్థిని బీజేపీ ఎందుకు పోటీలో నిలబెట్టింది?" అని ఆయన ప్రశ్నించారు. దీన్ని బట్టే కాంగ్రెస్‌ను ఎలాగైనా రేసు నుంచి తప్పించాలని బీజేపీ ముందు నుంచే స్కెచ్ వేసిందని అర్థమవుతోందన్నారు. ఇదే తరుణంలో తెలంగాణ ప్రాంతీయ రాజకీయాలను ప్రస్తావిస్తూ ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని లేకుండా చేయాలని బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు కలిసి కుట్రలు పన్నుతున్నాయని, ఆ రెండు పార్టీలు ఒక్కటేనని విమర్శించారు. మధ్యప్రదేశ్‌లో ఎన్నికల సంఘం ఏకపక్షంగా తీసుకున్న ఈ నిర్ణయాన్ని ఇక్కడి బీఆర్ఎస్ పార్టీ సమర్థిస్తుందా అని చామల నిలదీశారు. ఇలాంటి చిల్లర రాజకీయాలు చేస్తే ప్రజలు బుద్ధి చెబుతారని, ఎప్పటికీ అధికారంలోకి రాలేరని ఆయన హెచ్చరించారు.

### పీసా చట్టం.. ఆదివాసీల నిర్ణయాధికారానికి

## రక్షణ కవచం: మంత్రి సీతక్క



**హైదరాబాద్, జూన్ 10:** పీసా చట్టం ఆదివాసీల స్వాభిమానానికి ప్రతీక అని మంత్రి సీతక్క అన్నారు. గ్రామసభలను బలోపేతం చేసి గిరిజన హక్కులను కాపాడాలన్నారు.బుధవారం రాజేంద్రనగర్‌లో పీసా చట్టం అమలుపై రెండు రోజుల రాష్ట్రస్థాయి వర్క్‌షాప్‌ను మంత్రి ప్రారంభించి... ప్రసంగించారు. పీసా చట్టంపై అధికారులు, ప్రజాప్రతినిధులకు పూర్తి అవగాహన అవసరమని తెలిపారు. పీసా కేవలం చట్టం కాదని.. ఆదివాసీల స్వయం నిర్ణయాధికారానికి రక్షణ కవచమని వెల్లడించారు. గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలని.. గ్రామసభలే ప్రజాస్వామ్యానికి మూలస్తంభాలని మంత్రి తెలిపారు. సహజ వనరులపై గ్రామసభల నిర్ణయాధికారాన్ని పీసా చట్టం కల్పించిందన్నారు. చట్టం ఉన్నప్పటికీ కొన్ని ప్రాంతాల్లో చట్టవిరుద్ధ కార్యకలాపాలు కొనసాగుతు న్నాయని తెలిపారు. స్థానిక ప్రజల అభిప్రాయాలను పక్కనబెట్టి కార్పొరేట్ల చేతుల్లోకి సహజ వనరులు వెళ్లకూడదన్నారు.పీసా చట్ట స్ఫూర్తిని అర్థం చేసుకుని అమలు చేసినప్పుడే ఆదివాసీలకు న్యాయం జరుగు తుందని చెప్పారు. సర్పంచులు గ్రామాభివృద్ధి నిర్ణయాల్లో కీలక పాత్రపోషించాలని సూచించారు. ఆదివాసీ ప్రాంతాల అభివృద్ధి గ్రామసభల బలోపేతం తోనే సాధ్యమని స్పష్టం చేశారు. గిరిజన హ క్కుల పరిరక్షణతనకు ప్రత్యేకబాధ్యతగా చెప్పు కొచ్చారు. ఉన్నవారి కోసం కాదు.. లేని వారి కోసం పనిచేయడమే ప్రజా సేవఅని అన్నారు. గిరిజన ప్రాంతాల్లో ఇంకా ప్రాథమిక సదుపా యాల కొరత ఉందని సీతక్క వెల్లడించారు. గుట్టలు కరిగిపోతున్నాయని..సహజ వనరులు క్షీణిస్తున్నాయన్నారు. గ్రామ పంచాయతీలు, గ్రామసభలనుమరింత బలోపేతంచేయాలన్నారు. పీసా అమలులోనిసవాళ్ల కువర్క్‌షాప్ చర్చలు పరిష్కార మార్గాలు చూపా లనితెలిపారు.

# ధరల దెబ్బతో ప్రజల బతుకులు బరువెక్కాయి

**- కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వాలు నియంత్రణలో విఫలం: సీపీఐ**
**- కలెక్టరేట్ ఎదుట భారీ ధర్నా.. డీఆర్వోకు వినతి**
**- పెట్రోల్, గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని డిమాండ్**
**ప్రజా సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరిక**





**కుత్బుల్లాపూర్, జూన్ 10 ( నమస్తే భరత్ ):** నిత్యావసర వస్తువులు, పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్, విద్యుత్ చార్జీలు, విద్యా--వైద్య ఖర్చులు నిరంతరం పెరుగుతూ సామాన్య ప్రజల జీవనాన్ని దుర్భరంగా మారుస్తున్నాయని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు వి.ఎస్. బోస్ విమర్శించారు. ధరల పెరుగుదలను నియంత్రించడంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమయ్యాయని ఆరోపించారు. సీపీఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట బుధవారం సీపీఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో భారీ నిరసన ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా డీఆర్వో మాలతికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వి.ఎస్. బోస్ మాట్లాడుతూ, 2014లో సుమారు రూ.410గా ఉన్న గృహ వినియోగ ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ ధర ప్రస్తుతం రూ.1,150 దాటిందని, పెట్రోల్ ధర లీటరుకు రూ.70 నుంచి రూ.117కు చేరుకుందని పేర్కొన్నారు. డీజిల్, వంటనూనెలు, పప్పుధాన్యాలు, కూరగాయలు, పాలు, గుడ్లు, బియ్యం తదితర నిత్యావసర వస్తువుల ధరలు కూడా భారీగా పెరిగాయని తెలిపారు. దీంతో మధ్యతరగతి, పేద కుటుంబాల నెలవారీ ఖర్చులు గత దశాబ్దంలో దాదాపు రెట్టింపు అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో 'అచ్చే దిన్', 'అభివృద్ధి' పేరుతో హామీలు ఇచ్చిన ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం ధరల పెరుగుదలపై స్పందించడం లేదని విమర్శించారు. అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు తగ్గినా దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు ఎందుకు తగ్గడం లేదని ప్రశ్నించారు. కార్పొరేట్ సంస్థలకు లక్షల కోట్ల రూపాయల రాయితీలు ఇచ్చే ప్రభుత్వాలు ప్రజలకు సబ్సిడీలు అందించడంలో మాత్రం వెనకడుగు వేస్తున్నాయని ఆరోపించారు. రైతులకు పంటలకు గిట్టుబాటు ధరలు లభించకపోయినా మార్కెట్లో వినియోగదారులు అధిక ధరలు చెల్లించాల్సి వస్తోందని, నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించడంలోనూ ప్రభుత్వాలు విఫలమయ్యాయని పేర్కొన్నారు. ప్రజల కొనుగోలు శక్తి క్షీణిస్తున్న వేళ కొద్దిమంది కార్పొరేట్ సంస్థల సంపద మాత్రమే పెరుగుతుండటం ప్రభుత్వాల కార్పొరేట్ అనుకూల విధానాలకు



నిదర్శనమని అన్నారు. సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ మాట్లాడుతూ, ప్రజల కష్టాలను పట్టించుకోకుండా ప్రచార ఆర్భాటాలకు, కార్పొరేట్ ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇవ్వడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని హెచ్చరించారు. నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించాలని, పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలను తగ్గించాలని, ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, రైతులకు గిట్టుబాటు ధరలు, వినియోగదారులకు సరసమైన ధరలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. విద్య, వైద్యం, విద్యుత్, రవాణా రంగాల్లో ప్రజలపై పడుతున్న ఆర్థిక భారాన్ని తగ్గించాలని, నిల్వదారులు, కృత్రిమ కొరత సృష్టించే వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ధర్నా కార్యక్రమంలో ప్రజానాట్యమండలి కళాకారులు ప్రదర్శించిన గేయాలు ఆకట్టుకున్నాయి. సీపీఐ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువజనులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వాలు తక్షణ చర్యలు తీసుకోకపోతే మరింత ఉధృతమైన ఉద్యమాలు చేపడతామని సీపీఐ నేతలు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జి. దామోదర్ రెడ్డి, డి.జి. సాయిలు గౌడ్, తోటపల్లి శంకర్, హరినాథ్ రావు, కె. స్వామి, టి. సత్యప్రసాద్, రచ్చ కిషన్, నిమ్మల నర్సింహా, యాదయ్య గౌడ్, కృష్ణ, లక్ష్మీ, ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె. ధర్మేంద్ర, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పి. లక్ష్మణ్, మండల కార్యదర్శులు, ప్రజానాట్యమండలి, మహిళా, గిరిజన, విద్యార్థి, యువజన సంఘాల ప్రతినిధులతో పాటు వందలాది మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

## సన్రైజ్ క్రికెట్ క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో

**- మరిపెడ మున్సిపల్ చైర్ పర్సన్ మరియు మున్సిపల్ కమిషనర్ కి**
**- సన్రైజ్ క్రికెట్ క్లబ్ సభ్యులు వినతిపత్రం ఇవ్వడం జరిగింది**



**న్యాయమిత్ర:**-మరిపెడ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళిక లో భాగంగా 14 వార్డులో బుధవారం జరిగిన సమావేశంలో మినీ స్టేడియం మరియు లైబ్రరీ గురించి సన్రైజ్ క్రికెట్ క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సన్రైజ్ స్ట్రైక్ క్రికెట్ క్లబ్ మాట్లాడుతూ. మరిపెడ మున్సిపాలిటీ రోజురోజుకీ అంచలంచలుగా ఎదుగుతూ పెద్ద పట్టణాలకు దీటుగా నిలబడుతున్న తరుణంలో మున్సిపాలిటీకి ఒక క్రీడాస్థలం కూడా లేకపోవడం శోచనీయమని చుట్టుపక్కల అన్ని మండలాలు మరియు మున్సిపాలిటీలలో సౌకర్యవంతమైన స్టేడియాలు ఉన్నాయి. అలాంటిది మన మరిపెడ మున్సిపాలిటీకి క్రికెట్ స్థలం లేకపోవడం చాలా బాధాకరమని అన్నారు. పోలీస్ శిక్షణ కి తయారయ్యే అభ్యర్థులు, క్రీడాకారులు, ఉదయపు నడక చేసేవారికి ,పెద్దలకు, పిల్లలకు క్రీడాస్థలం అవసరమని శారీరక ,మానసిక ఆరోగ్యానికి చాలా దోహదపడుతుందని అన్నారు . మినీ స్టేడియానికి స్థలాన్ని కేటాయించి దాని అభివృద్ధికి దోహదం చేయాలని మున్సిపల్ చైర్ పర్సన్ కి మరియు కమిషనర్ కి విన్నవించడం జరిగింది. అలాగే పోటీ పరీక్షలకు తయారయ్యే అభ్యర్థులకు చదువుకోవడానికి సరైన సౌకర్యాలు లేవని అందువలన ఒక గ్రంథాలయాన్ని అందుబాటులో తేవాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో సన్రైస్ క్రికెట్ క్లబ్ సభ్యులు బోడ రవి,అశోక్ ,దసరా, హరీష్, అన్వేష్, వెంకన్న, మరియు మరిపెడ స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# మట్టిలో మాణిక్యాలు... ఘన విజయాలు

**- ప్రభుత్వ కళాశాలలకు దిక్సూచిగా కె.ఎం. పాండు మెమోరియల్ వొకేషనల్ జూనియర్ కళాశాల - ఇంటర్ ఫలితాల్లో ప్రైవేట్ కళాశాలలకు దీటుగా ప్రతిభ.. మెరిసిన నిరుపేద విద్యార్థులు**
**- టాపర్లను సత్కరించిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద్**







**కుత్బుల్లాపూర్, జూన్ 10 ( నమస్తే భరత్ ):** పేదరికం ప్రతిభకు అడ్డుకాదని మరోసారి నిరూపించారు కె.ఎం. పాండు మెమోరియల్ గవర్నమెంట్ వొకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థులు. నాణ్యమైన విద్య, ఉపాధి ప్రధాన లక్ష్యంగా ఏర్పాటు చేసిన ఈ ప్రభుత్వ కళాశాల విద్యార్థులు ఇంటర్మీడియట్ ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబర్చి ప్రైవేట్ కళాశాలలకు ఏమాత్రం తీసిపోమని చాటిచెప్పారు. అత్యుత్తమ ఫలితాలతో ప్రభుత్వ విద్యాసంస్థలకు ఆదర్శంగా నిలుస్తూ ఇతర కళాశాలలకు దిక్సూచిగా మారింది.నిరుపేద విద్యార్థులకు ఉన్నత విద్యే లక్ష్యంకుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పేద, మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన వృత్తి విద్య అందించాలనే సంకల్పంతో బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ తన తండ్రి కె.ఎం. పాండు జ్ఞాపకార్థం స్వంత నిధులతో ఈ కళాశాలను నిర్మించారు. 2023 ఆగస్టు 17న ప్రారంభమైన ఈ కళాశాల తొలి విద్యా సంవత్సరంలో 368 మంది విద్యార్థులతో ప్రారంభమై, ప్రస్తుతం 2025-26 విద్యా సంవత్సరానికి 926 మంది విద్యార్థులతో అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది.ఉపాధి కల్పనకు దోహదపడే వినూత్న కోర్సులువిద్యతో పాటు ఉపాధి అవకాశాలను కల్పించే లక్ష్యంతో కళాశాలలో సాధారణ కోర్సులతో పాటు పలు వృత్తి విద్యా కోర్సులను అందిస్తున్నారు. బైపీసీ, ఎంపీసీ, సీఈసీ, హెచ్ఈసీ కోర్సులతో పాటు మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ (ఎంపీహెచ్డబ్ల్యూ), మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ (ఎంఎల్టీ), కంపెనీ సెక్రటరీ (సీఎస్), ఎలక్ట్రికల్ టెక్నీషియన్ (ఈటీ), ఫార్మా టెక్నాలజీ వంటి ఉపాధి ప్రధాన కోర్సులు విద్యార్థులను ఆకర్షిస్తున్నాయి. గత విద్యా సంవత్సరంలో ప్రవేశపెట్టిన ఫార్మా టెక్నాలజీ కోర్సులో 98 శాతం ఫలితాలు నమోదవడం విశేషం.అద్భుత ఫలితాలతో మెరిసిన విద్యార్థులు2026 విద్యా సంవత్సరంలో పలువురు విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించి కళాశాలకు కీర్తి తెచ్చారు. ఎంపీహెచ్డబ్ల్యూ కోర్సులో జి. భాగ్యశ్రీ -- 981, ఎంఎల్టీలో కె. పూజిత -- 970, కంపెనీ సెక్రటరీలో ఏ. అక్షయ, టీ. రోషిణి -- 966, ఎలక్ట్రికల్ టెక్నీషియన్లో ఎం. లిఖిత -- 943, పి. శ్రీహరి -- 936, ఎంపీసీ-2లో పి. జోష్ణ -- 981, వి. వర్షిత -- 951, వడ్ల వర్షిత -- 940, బైపీసీ-1లో వాలియా జబీన్ 428/470, సీఈసీ-2లో బి. సంజన -- 839, హెచ్ఈసీ-2లో కె. మాలతి -- 882 మార్కులు సాధించారు.టాపర్లకు ఎమ్మెల్యే సత్కారంఉత్తమ ఫలితాలు సాధించి ప్రభుత్వ కళాశాలల విద్యార్థులకు ఆదర్శంగా నిలిచిన విద్యార్థులను బుధవారం కుత్బుల్లాపూర్లోని తన నివాస కార్యాలయంలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ శాలువాలతో సత్కరించి అభినందించారు.'విద్యతోనే జీవితంలో వెలుగు'ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ మాట్లాడుతూ, విద్య ద్వారానే అజ్ఞానాన్ని రూపుమాపి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చనే విశ్వాసంతో తన తండ్రి కె.ఎం. పాండు ఆశయాలను ముందుకు తీసుకెళ్తున్నామని అన్నారు. నిరుపేద విద్యార్థులకు ఉపాధి కల్పనతో కూడిన నాణ్యమైన విద్య అందించడమే కళాశాల ప్రధాన లక్ష్యమని తెలిపారు. విద్యార్థులు ఇదే కృషితో ఉన్నత విద్యను అభ్యసించి ఉజ్వల భవిష్యత్తు నిర్మించుకోవాలని ఆకాంక్షించారు. విద్యార్థుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో అదనపు తరగతి గదుల నిర్మాణం చేపడతామని, సుదూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులు, సిబ్బంది సౌకర్యార్థం కళాశాల వద్ద బస్టాప్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ఉపాధి ప్రధాన కోర్సులను ప్రారంభించేందుకు తన పూర్తి సహకారం ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ షేక్ మైమూన్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నాగేందర్, కళాశాల సిబ్బంది, వెలుగు ఎడ్యుకేషనల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు నారాయణరావు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఐఆర్ పేరుతో ఓటర్ల తొలగింపుపై అప్రమత్తంగా ఉండాలి

**- ఎమ్మెల్యే రామచంద్రునాయక్**



నమస్తే భారత్ :-మరిపెడ ఓటు హక్కు పరిరక్షణలో బూత్ లెవెల్ ఏజెంట్లు (బీఎల్ఏలు) కీలక పాత్ర పోషించాలని డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్ అన్నారు. మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని భార్గవ ఫంక్షన్ హాల్లో బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బీఎల్ఏల శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్సీ ఆకర్ల నర్సిరెడ్డి, టీపీసీసీ కోఆర్డినేటర్ డాక్టర్ పులి అనిల్ కుమార్, ఎండి అబజ్ ఖాన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామచంద్రునాయక్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం చేపడుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియ పేరుతో అసలైన ఓటర్ల పేర్లు తొలగిస్తూ, డమ్మీ ఓట్లు నమోదు చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఆయన విమర్శించారు. దేశ సంపదను కొందరు పారిశ్రామికవేత్తలకు అనుకూలంగా మలచే విధానాలను కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తోందని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటు హక్కు అత్యంత కీలకమని తెలిపారు.బీఎల్ ఏలు సమన్వయంతో పనిచేసి ఎస్ఐ ఐఆర్ ప్రక్రియను సక్రమంగా పర్యవేక్షించాలని, అర్హులైన ఓటర్ల పేర్లు ఎట్టి పరిస్థితుల్లోనూ తొలగిపోకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతి ఓటరును గుర్తించి వారి హక్కును కాపాడేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, బూత్ లెవెల్ ఏజెంట్లు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు

# అక్రమ బోరు తవ్వకాలకు రెవెన్యూ బ్రేక్

**- స్థానికుల ఫిర్యాదుతో రంగంలోకి దిగిన ఆర్ఐ కలీం - బోరు తవ్వక యంత్రం సీజ్.. రూ 15 వేల జరిమానా విధింపు - వాల్టా చట్ట ఉల్లంఘనపై కఠిన చర్యల హెచ్చరిక**
**- భూగర్భ జలాల పరిరక్షణలో రాజీ లేదన్న అధికారులు**









**కుత్బుల్లాపూర్, జూన్ 10 ( నమస్తే భరత్ ):** జనావాసాల మధ్య ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ చేపట్టిన అక్రమ బోరు తవ్వకాలకు రెవెన్యూ శాఖ అడ్డుకట్ట వేసింది. సంజీవయ్య నగర్ కాలనీలో ప్రభుత్వ బోరుకు కేవలం 10 మీటర్ల దూరంలో మరో బోరు తవ్వేందుకు చేసిన ప్రయత్నం స్థానికుల అప్రమత్తతతో నిలిచిపోయింది. స్థానికుల ఫిర్యాదు అందుకున్న ఆర్ఐ కలీం వెంటనే స్పందించి సంబంధిత రెవెన్యూ సిబ్బందిని సంఘటన స్థలానికి పంపించారు. అధికారులు అక్కడికి చేరుకుని పరిశీలించగా ప్రభుత్వ బోరుకు అత్యంత సమీపంలో నిబంధనలకు విరుద్ధంగా బోరు తవ్వకాలు చేపడుతున్నట్లు గుర్తించారు. వెంటనే తవ్వకాలను నిలిపివేయడంతో పాటు బోరు తవ్వకాలకు వినియోగిస్తున్న యంత్రం, వాహనాన్ని సీజ్ చేశారు. నిబంధనల ఉల్లంఘనకు పాల్పడిన నిర్వాహకులపై భారీ జరిమానా కూడా విధించారు. అధికారుల చర్యలతో అక్కడ నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు సద్దుమణిగాయి. కాలనీలో ప్రజల తాగునీటి అవసరాల కోసం ప్రభుత్వం సుమారు 12 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన 6 అంగుళాల బోరుకు అత్యంత సమీపంలో మరో బోరు తవ్వడం వల్ల భూగర్భ జలమట్టాలు తగ్గిపోయే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. కాలనీ అధ్యక్షుడు యాదగిరి నేతృత్వంలో స్థానికులు తవ్వకాలను అడ్డుకుని అధికారులకు ఫిర్యాదు చేశారు. విషయం తెలుసుకున్న ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు కూడా సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ప్రజల తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని అక్రమ తవ్వకాలను వెంటనే నిలిపివేయాలని సూచించారు. దీంతో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారకుండా నివారించగలిగారు. ఈ సందర్భంగా ఆర్ఐ కలీం మాట్లాడుతూ, "భూగర్భ జలాలు ప్రజలందరి ఉమ్మడి ఆస్తి. వాటి పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత. వాల్టా చట్టం, ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ బోరు తవ్వకాలు చేపట్టే వారిపై ఎలాంటి ఉపేక్ష ఉండదు. అవసరమైతే క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు వాహనాలను సీజ్ చేసి కఠిన చర్యలు తీసుకుంటాం. భవిష్యత్ తరాలకు నీటి వనరులను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలి" అని స్పష్టం చేశారు. స్థానికుల చొరవ, రెవెన్యూ శాఖ తక్షణ స్పందనతో అక్రమ బోరు తవ్వకాలు నిలిచిపోవడంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై అధికారులు కఠినంగా వ్యవహరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు దేవరకొండ శ్రీనివాస్, కాలనీ అధ్యక్షుడు యాదగిరి, రవి కుమార్ యాదవ్, యువ నాయకుడు గంగాధర్, కాశీ విశ్వనాథ్, విజయ్ కుమార్ యాదవ్, కాలనీ మహిళలు, స్థానికులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# తాగునీటి సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**- వాటర్ వర్క్స్ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ నేతల ధర్నా - 131, 132 డివిజన్లలో నీటి సరఫరాపై ప్రజల ఆందోళన - లో ప్రెషర్, నీటి సరఫరాతో తీవ్ర ఇబ్బందులు**
**- పారిశుధ్యం, డ్రైనేజీ సమస్యలపై అధికారులకు వినతి - త్వరితగతిన చర్యలు తీసుకుంటామని జీఎం హామీ**





**కుత్బుల్లాపూర్, జూన్ 10 ( నమస్తే భరత్ ):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని 131-కుత్బుల్లాపూర్, 132-జీడిమెట్ల డివిజన్లలో నెలకొన్న తాగునీటి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజలతో కలిసి బుధవారం ఏపీహెచ్బీ కాలనీలోని వాటర్ వర్క్స్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రెండు డివిజన్లలోని అనేక కాలనీల ప్రజలు గత కొంతకాలంగా తీవ్ర తాగునీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా తక్కువ ఒత్తిడితో నీటి సరఫరా రావడం, నిర్ణీత సమయాలకు నీరు అందకపోవడం, తరచూ సరఫరాలో అంతరాయాలు ఏర్పడటం వల్ల ప్రజలు నిత్యావసర అవసరాలు తీర్చుకోవడంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అదే విధంగా పలు కాలనీల్లో పారిశుధ్య నిర్వహణ సక్రమంగా లేకపోవడం, డ్రైనేజీ వ్యవస్థ దెబ్బతినడంతో ప్రజారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. వర్షాకాలం నేపథ్యంలో పరిస్థితులు మరింత విషమించే అవకాశం ఉన్నందున సంబంధిత శాఖలు అప్రమత్తమై శాశ్వత పరిష్కార చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం వాటర్ వర్క్స్ జనరల్ మేనేజర్ను కలిసి వినతిపత్రం సమర్పించారు. 131, 132 డివిజన్లలో తక్కువ నీటి ఒత్తిడి సమస్యను వెంటనే పరిష్కరించడం, తాగునీటి సరఫరాను క్రమబద్ధీకరించడం, పారిశుధ్య నిర్వహణను మెరుగుపరచడం, అవసరమైన ప్రాంతాల్లో డ్రైనేజీ మరమ్మతులు, అభివృద్ధి పనులు చేపట్టాలని కోరారు. వినతిపత్రాన్ని స్వీకరించిన జనరల్ మేనేజర్ సమస్యలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో 131, 132 డివిజన్ల బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, మహిళలు, యువకులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# సంపాదకీయం

## ముందస్తు చర్యలతో భారత్ స్థిరం

గల్ఫ్ యుద్ధం కారణంగా అత్యంత ప్రభావితం అయ్యే దేశాల్లో భారత్ కూడా ఒకటి. మన దేశంలో చమురు, ఎల్పీజీ వినియోగం పెరిగిన కారణంగా మన గల్ఫ్ దేశాలపై ఆధారపడి ఉన్నాం. దీంతో మనం కూడా ప్రభావితం అవుతున్నాం. 90 శాతం చమురు, ఎల్పీసీ 60 శాతం, ఎల్ఎన్జీ 50 శాతం దిగుమతి చేసుకుంటున్నాం. పూర్తిగా గల్ఫ్గా, చమురు ఉత్పత్తి దేశాల్లో ఉద్రిక్తతలు నెలకొన్నా. బ్యాదల్ మాండెల్, ఆర్మూజ్ జలసంధిలో ఇబ్బందులు వచ్చినా ప్రభావితం అవుతున్నాం. కానీ తట్టుకుని నిలబడుతున్నాం.భారత్ గల్ఫ్ దేశాల నుంచి 90% క్రూడ్ ఆయిల్, 60% ఎల్పీజీ, 50% ఎల్ఎన్జీ దిగుమతి చేస్తోంది, ఇది రోజువారీ వినియోగాన్ని 5 మిలియన్ బ్యారెళ్లకు చేర్చింది. బ్యాబ్ ఎల్ మండబ్, స్ట్రెయిట్ ఆఫ్ హార్మూజ్ జలసంధుల్లో దాడులు జరిగినా, రోజుకు 7?8 మిలియన్ బ్యారెళ్ల సరఫరా దెబ్బతింటుంది. ధరలు 20% పెరిగి బ్యారెల్కు 95 డాలర్లు దాటింది. దీని వల్ల దిగుమతి ఖర్చు వారానికి రూ.15 వేల కోట్లు పెరిగింది. భారత్ ముందస్తున ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టింది. ఎక్కువ నిల్వలు ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. 25 రోజులకు సరిపోయే క్రూడ్ నిల్వలు, ఎల్పీజీ 30 రోజులకు, పెట్రోల్, డీజిల్ 25 రోజులకు, ఎల్ఎన్జీ పది రోజులకు సరిపడా నిల్వలు ఉన్నాయి. వీటిని జాగ్రత్తగా వాడుకోవడం ద్వారా ప్రస్తుతం క్రైసిస్ నుంచి బయటపడే వీలు ఉంటుంది.భారత్ మూడు రకాలుగా ప్రయత్నం చేస్తోంది. వ్యూహాత్మక ప్రణాళికలు రూపొందిస్తోంది. రష్యా నుంచి 30 బిలియన్ బ్యారెళ్ల ఇంధనం దిగుమతి చేసుకుంటున్నాం. అంగోలా నుంచి 3.4 మిలియన్ బ్యారెళ్లు, కాంగో నుంచి 1.3 మిలియన్ బ్యారెళ్ల ఆయిల్ దిగుమతి చేసుకుంటున్నాం. వీటిద్వారా మనపై యుద్ధ ప్రభావం తగ్గించుకుంటున్నాం. ఒక దేశంపై ఆధారపడకుండా 40 దేశాల నుంచి చమురు కొంటున్నాం. ప్రస్తుతం యుద్ధం జరుగుతున్న గల్ఫ్ దేశాల నుంచి 70 శాతం చమురు ఆగిపోయింది. అయినా ఇబ్బంది లేదు. దౌత్యపరంగా ఇరాన్తో మాట్లాడడంతో మన ఓడలు సురక్షితంగా భారత్కు వస్తున్నాయి.మోదీ అధికారంలోకి వచ్చాక మన స్ట్రాటజిక్ రిజర్వులు పెంచేందుకు ఇండియన్ స్ట్రాటజిక్ పెట్రోలియం రిజర్వ్స్ లిమిటెడ్ అనే కార్పొరేషన్ ఏర్పాటు చేసింది. దేశంలో మూడు ప్రాంతాల్లో చమురు నిల్వ చేస్తోంది. అండర్గ్రౌండ్లో పెద్ద ఎత్తున చమురు నిల్వలు చేస్తోంది. భూమి ఉపరితలం నుంచి 500 మీటర్ల లోపల స్టోరేజీ కెపాసిటీ ఉంది. 10 ఏళ్ల క్రితం విశాఖపట్టణంలో ఏర్పాటు చేశారు. తర్వాత తమిళనాడులోని పాదూర్లో రిజర్వులు ఏర్పాటు చేశారు. కర్ణాటకలోని మంగళూరులో కూడా నిర్వలు ఏర్పాటు చేశారు. విశాఖపట్టణంలో 60 మిలియన్ టన్నుల నిల్వల సామర్థ్యం ఉంది. మంగళూరులో 20 వేల టన్నులు, పాదూరులో కూడా 20 వేల టన్నులు నిల్వ సామర్థ్యం ఉంది.వార్షికంగా మనకు 31 మి.టి ఎల్పీజీ అవసరం ప్రస్తుతం 20% కొరత ఉన్నా, కమర్షియల్ (హోటల్స్, ఇండస్ట్రీలు) వాడకంపై 25% కోత పెట్టి 80% గృహావసరాలు (10 మి.టి.) రక్షించారు. 2014లో మోదీ అధికారంలోకి వచ్చాక గ్యాస్ కనెక్షనుల గణనీయంగా ఇచ్చారు. ప్రస్తుతం 33 కోట్ల కనెక్షన్లు ఉన్నాయి. బాటలింగ్ స్టేషన్లు 23 మెట్రిక్ టన్నులకు పెంచారు. ఈ స్టేషన్లు 186 నుంచి 210కి పెంచాం. ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్లు 13 వేల నుంచి 25 వేలకు పెరిగారు. వాడకం పెరిగింది. అందుకు తగినట్లుగా ఉజ్వల్ యోజన కింద గ్యాస్ కనెక్షన్లు ఇచ్చారు. ఒడిదుడుకులు ఉన్నా భారత్ తట్టుకుంటోంది.మిగతా దేశాలతో పోలిస్తే మనం ప్రభావితం కావడం లేదు. పాకిస్తాన్, శ్రీలంక, బంగ్లాదేశ్ మాత్రం తీవ్రంగా ప్రభావితం అవుతున్నాయి. మోదీ ప్రభుత్వ ముందచూపు ఇప్పుడు మనల్ని సురక్షితంగా ఉంచింది. పెరుగుతున్న ఇంధన ధరలు, అంతర్జాతీయ మార్కెట్లో మారుతున్న పరిణామాల నేపథ్యంలో, కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి సుజాత శర్మ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. గ్యాస్ వినియోగాన్ని పొదుపుగా చేయాలని ఆమె చేసిన సూచనలు ఆసక్తిని రేపుతున్నాయి. ప్రజలు గ్యాస్ వినియోగాన్ని వీలైనంత వరకు తగ్గించుకోవాలని, పొదుపు పాటించాలని కోరారు. ఇది కేవలం ఆర్థిక పొదుపు కోసమే కాకుండా, దేశ ఇంధన భద్రత దృష్ట్యా కూడా అవసరమని ఆమె పేర్కొన్నారు.ఉక్రెయిన్-రష్యా, ఇరాన్-అమెరికా మధ్య జరుగుతున్న ఉద్రిక్తతల వల్ల ప్రపంచవ్యాప్తంగా సహజ వాయువు సరఫరాపై ప్రభావం పడింది. దిగుమతి చేసుకునే గ్యాస్ ధరలు భారీగా పెరగడంతో ప్రభుత్వంపై భారం పడుతోంది. దేశీయంగా గ్యాస్ నిల్వలను సమర్థవంతంగా నిర్వహించాలంటే వినియోగదారులు కూడా తమ వంతు బాధ్యతగా అనవసర వినియోగాన్ని తగ్గించాలని ఆమె సూచించారు. వంట గ్యాస్ పై ఆధారపడటం తగ్గించి, సౌర శక్తి లేదా ఇతర పునరుత్పాదక ఇంధన వనరుల వైపు ప్రజలు మళ్లాలని ఆమె కోరారు.పారిశ్రామిక రంగంలో కూడా గ్యాస్ వాడకంలో అత్యాధునిక సాంకేతికతను వాడి వృథాను అరికట్టాలని ఆమె కోరారు. ఈ వ్యాఖ్యలపై సోషల్ మీడియాలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే గ్యాస్ సిలిండర్ ధరలు సామాన్యుడికి భారంగా మారాయని, ఇలాంటి సమయంలో వినియోగం తగ్గించుకోమనడం ఎంతవరకు సమంజసం అని కొందరు ప్రశ్నిస్తున్నారు. అయితే, భవిష్యత్ అవసరాల దృష్ట్యా పొదుపు పాటించడం మంచిదేనని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వ యంత్రాంగం నుంచి వచ్చిన ఈ సూచన, రాబోయే రోజుల్లో ఇంధన కొరత ఏర్పడే అవకాశం ఉందనే సంకేతాన్ని ఇస్తోంది. అటు ప్రభుత్వం సబ్సిడీల భారాన్ని తగ్గించుకోవాలని చూస్తుంటే, ఇటు సామాన్యుడు మాత్రం ధరల సెగతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నాడు..

# 'బిపిసిఎల్' ప్రాజెక్టుకు ఎదురుదెబ్బ?

- ప్రజల అభిప్రాయాలు తీసుకోవాలని ఆదేశాలు
- మోసం..దగాతో నివేదిక అందజేత
- ప్రజల జీవన స్థితి పక్కదారి




నెల్లూరు: నెల్లూరు జిల్లాలోని రామాయపట్నం వద్ద ఏర్పాటు చేయనున్న భారత పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (బిపిసిఎల్) ప్రాజెక్టుకు మంత్రివర్గ కమిటీ బ్రేక్ వేసింది. ప్రజలను, ప్రజా ప్రతినిధులను, రాజకీయ పార్టీల ప్రతినిధులను ఎవరినీ ప్రజాభిప్రాయసేకరణకు రానివ్వకుండా అంతా కంపెనీ ప్రతినిధులతో తూతూ మంత్రంగా నిర్వహించిన సేకరణకు ఎదురుదెబ్బతగలింది. 30 రోజుల్లో మళ్లీ ప్రజల అభిప్రాయాలు తీసుకొని పూర్తి నివేదక పంపాలని మంత్రివర్గ కమిటీ ఆదేశాలు జారీ చేసింది. ప్రజల ముందు పూర్తి సమాచారం పెట్టి ఆమోదం తీసుకోవాలని చెప్పడంతో కంపెనీ ప్రతినిధులు కుయ్యో.. మొర్రో అంటున్నారు. ప్రజలకు కంపెనీ గురించి కనీస సమాచారం ఇవ్వకుండా అంతా గోప్యంగా జరిపి ఇప్పటి వరకు నివేదక ఇవ్వలేదు.బిపిసిఎల్ కంపెనీ రామాయపట్నం కేంద్రంగా పెట్రోల్ రీఫైనల్ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టింది.. ఇందుకోసం 6000 ఎకరాలు భూసేకరణ పూర్తి చేసి కంపెనీ ప్రతినిధులకు అధికారులు అప్పగించారు. చేవూరు, రావూరు, ప్రాంతాల్లో ఏర్పాటు చేయనున్న ప్రాజెక్టుకు 2025 డిసెంబర్లో ప్రజాభిప్రాయసేకరణ నిర్వహించారు. ఇందులో ఎపి పొల్యూషన్? కంట్రోల్ బోర్డు (ఎపిపిసిబి) ప్రతినిధులు హాజరయ్యారు. ఆరోజు గ్రామస్తులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, శాస్త్రవేత్తలు, పర్యావరణ వేత్తలను ఎవరినీ అటు వైపు రానివ్వకుండా తమకు అనుకూలమైన వ్యక్తులు, కంపెనీ ప్రతినిధులు, అధికారపార్టీ ఎంఎల్ఎ అనుచరులతో ప్రజాభిప్రాయ సేకరణ పూర్తి చేశారు. ప్రజల ముందు పూర్తి నివేదిక పెట్టాల్సి ఉంది. ఆ రోజు అలాంటి కార్యక్రమాలు ఏమీ చేయకుండా కేవలం తూతూ మంత్రంగా పబ్లిక్ హియిరింగ్ ముగించారు. ఇప్పటి వరకు మినిట్ బయటకు రాలేదు. కంపెనీ అనుమతుల కోసం వెళ్లిన ప్రతినిధులకు అనుమతులు ఇవ్వకుండా పక్కనపెట్టినట్లు తెలిసింది. మళ్లీ ప్రజల ముందు ఉంచి అభిప్రాయం తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. టర్మ్ ఆఫ్ రిఫరెన్స్ (టిఒపి) 30 రోజులు గడువు ఇచ్చింది. ఎపిపిసిబి నోటిఫికేషన్ విడుదల చేసి, ప్రజలకు వాస్తవాలు చెప్పి, వారి అభిప్రాయాలు తీసుకోవాలని ఆదేశించారు. ఈనెల 6న నోటీసులు జారీ చేసినట్లు తెలిసింది. వాల్యూమ్ 2 లోనూ ప్రజలకు జరిగే నష్టాలను స్పష్టం చేయలేదు. ఇది కేవలం పెట్రోల్ రిఫైనరీ కాకుండా, అందులో పెట్రోల్ కెమికల్ ప్రాజెక్టు వస్తుంది. ఈ ప్రాజెక్టు వల్ల కలిగే నష్టాలను ప్రజలకు ఎక్కడా వివరించలేదు. ప్రభుత్వానికి పంపిన నివేదకలోనూ ఎక్కడా చూపిం చలేదని తెలిసింది. స్థానిక అధికారపార్టీ ఎంఎల్ఎ, వారి అనుచరులను పెట్టకొని పబ్లిక్ హియిరింగ్ జరిగిందని రికార్డులు సృష్టించారు. దీనిని కమిటీ తప్పుపట్టినట్లు సమాచారం. 2003లో కృష్ణపట్నం వద్ద పివిసి ప్రాజెక్టు రూ.1.75 లక్షల ఇథనాల్ ప్రాజెక్టును ప్రజలు వ్యతిరేకించారు. బిపిసిఎల్ ప్రాజెక్టులో అంతకన్నా మూడు రెట్లు ఇథనాల్ వస్తుందని తెలుస్తోంది. ఇది ఎంత ప్రమాదకరమో తెలుస్తోంది. బిపిసిఎల్ ప్రాజెక్టు వల్ల కలిగే నష్టాలను ఎక్కడా చూపించకుండా అనుమతుల కోసం కంపెనీ ప్రతినిధులు చేస్తున్న ప్రయత్నానికి చుక్కెదురైంది. ఇతర దేశాల నుంచి క్రూడాయిల్ రామాయపట్నం పోర్టుకు వస్తుంది. అక్కడ నుంచి బిపిసిఎల్ కంపెనీ చమురును :శుద్ధి చేస్తుంది. పెట్రోల్, డీజిల్, క్రూడాయిల్, ఎల్పిజి, న్యాప్గా విడగొడతారు. పెట్రో కెమికల్స్ వస్తుంది. దీని నుంచి ఇథలిన్, పాలీ ఇథలిన్, పివిసి, థైరిన్ వంటి ప్రమాదకరమైన రసాయనాలు బయటకు తీస్తారు. వీటిని అత్యంత జాగ్రత్తగా నిల్వచేయాల్సి ఉంటుంది. కనీస ప్రమాణాలు పాటించకపోతే ఇటీవల విశాఖపట్నంలో జరిగిన థైరిన్ ప్రమాదం ఇందుకు ఉదాహరణగా చెప్పొచ్చు. ఈ విషయాలను ఎక్కడా ప్రజలకు కంపెనీ చెప్పలేదని ప్రముఖ శాస్త్రవేత్త బాబురావు తెలిపారు. ప్రజలకు వాస్తవాలు చెప్పకుండా దొడ్డిదారిన బిపిసిఎల్ ప్రాజెక్టుకు అనుమతులు తీసుకోవాలని ప్రయత్నాలు చేస్తుందని, దీనిని ప్రజలు గమనించాలని, తమ అభిప్రాయాలను రాతపూర్వకంగా తెలియజేయవచ్చునని తెలిపారు. ఈ కంపెనీ వల్ల ప్రజలు అత్యంత ప్రమాదకరమైన వ్యాధుల బారినపడనున్నారు. ప్రతిరోజూ 26 వేల క్యూబిక్ మీటర్లు సముద్ర వాటర్ను ఒక గంటకు వినియోగించనున్నారు. ప్రతిరోజూ 6.24 లక్షల క్యూబిక్ మీటర్ వాటర్ వినియోగించునున్నారు.

# మంత్రివర్గ మార్పులపై ఊహాగానాలు

విజయవాడ, : ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో కేబినెట్ పునర్వ్యవస్థీ కరణపై జోరుగా చర్చ జరుగుతోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు తన మంత్రివర్గంలో భారీ మార్పులు చేపట్టబోతున్నారనే ఊహాగా నాలు ఊపందుకున్నాయి. ప్రభుత్వ పనితీరును మెరుగుపరచడానికి, రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ చేపట్టేందుకు సీఎం సిద్ధమవుతున్నారని మీడియాలో కథనాలు వస్తున్నాయిముఖ్యమ ంత్రి చంద్రబాబు తన పాలనలో ఎప్పుడూ క్రమశిక్షణకు, పనితీరుకు పెద్దపీట వేస్తారు. ప్రస్తుతం ఉన్న మంత్రుల పనితీరుపై ఆయన సంతృప్తిగా లేరని, అందుకే సుమారు 10 మంది మంత్రుల శాఖలను మార్చడం లేదా వారిని పదవుల నుండి తొలగించడం వంటి కఠిన నిర్ణయాలు తీసుకోబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి.ప్రధానంగా మంత్రుల పనితీరును అంచనా వేయడానికి కొన్ని కీలక ప్రమాణాలను ఆయన ప్రాతిపదికగా తీసుకుంటున్నట్టు సమాచారం. ముఖ్యంగా మంత్రులు తమకు కేటాయించిన శాఖలపై ఎంతవరకు అవగాహన కలిగి ఉన్నారు? ఎంతమేరకు పట్టు సాధించారని బేరీజు వేస్తున్నారు. పాలనలో అధికారులతో కలిసి ఎలా పని చేస్తున్నారు? ఎన్ని సమీక్షా సమావేశాలు నిర్వహించారు? కేంద్ర ప్రభుత్వం నుండి తమ శాఖలకు రావాల్సిన నిధులను రాబట్టడంలో ఎంతవరకు సఫలీకృతులయ్యారు? ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో మంత్రులు ఏ మేరకు కృషి చేశారు? ఎన్ని ప్రెస్ మీట్స్ నిర్వహించి ప్రత్యర్థుల విమర్శలను తిప్పికొట్టారు? .. లాంటి అంశాలపై చంద్రబాబు నివేదికలు రెడీ చేస్తున్నట్టు తెలుస్తోంది.ప్రతి మంత్రికీ ఒక ప్రోగ్రెస్ కార్డ్ సిద్ధమవుతోంది. ఈ నివేదికలు కేవలం పైపైన పరిశీలనతో కాకుండా, ప్రతి నిమిషం వారి పనితీరును పర్యవేక్షించి తయారు చేస్తున్నారు. ఈ రిపోర్టుల ఆధారంగానే ఎవరిని కొనసాగించాలి, ఎవరికి ఉద్వాసన పలకాలి అనే విషయంలో సీఎం ఒక ప్రాథమిక అవగాహనకు వచ్చినట్లు సమాచారం. ఈ పరిణామం ప్రస్తుతం ఉన్న చాలా మంది మంత్రులకు నిద్ర లేకుండా చేస్తోంది.ఈసారి జరగబోయే మార్పుల్లో లోకేశ్ టీంకు అత్యధిక ప్రాధాన్యత లభిస్తుందని గుసగుసలు వినిపిస్తున్నాయి. భవిష్యత్తు రాజకీయాలను దృష్టిలో ఉంచుకుని, లోకేష్కు అండగా ఉండేలా ఉత్సాహవంతులైన నాయకులకు, యువకులకు మంత్రివర్గంలో చోటు కల్పించాలని చంద్రబాబు భావిస్తున్నట్టు తెలుస్తోంది. లోకేష్ ఆలోచనలకు అనుగుణంగా పనిచేసే వారికే ఈసారి పెద్దపీట వేయబోతున్నట్లు సమాచారం.ఈ మంత్రివర్గ మార్పులు కేవలం పరిపాలన కోసమే కాకుండా, వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ఉంటాయని తెలుస్తోంది. ఎన్నికలకు వెళ్లే ముందు బలమైన టీమ్ను సిద్ధం చేసుకోవడం చంద్రబాబు వ్యూహం. ఉగాది పండుగ నాటికి లేదా మరో రెండు మూడు నెలల్లో ఈ మార్పులు ఉండవచ్చని రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. అయితే అధికారికంగా కేబినెట్ మార్పులు, చేర్పులకు సంబంధించి ఎలాంటి సమాచారమూ లేదు.మొత్తానికి ఏపీ క్యాబినెట్లో రాబోయే మార్పులు కేవలం వ్యక్తుల మార్పు మాత్రమే కాదు, అది ప్రభుత్వ పనితీరులో వేగాన్ని పెంచే ప్రయత్నం. 10 మంది మంత్రుల శాఖల మార్పు, కొత్త రక్తానికి అవకాశం ఇవ్వడం ద్వారా పాలనలో కొత్త ఉత్తేజాన్ని తీసుకురావాలని చంద్రబాబు ప్లాన్ చేస్తున్నారు. ఈ ప్రోగ్రెస్ కార్డ్ రాజకీయాల్లో ఎవరి భవిష్యత్తును నిర్ణయిస్తుందో వేచి చూడాలి.

కూటమి పార్టీలు..: ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో నారా లోకేశ్ ఒకరకంగా భావి నేతగా అవతరిస్తున్నారు. నారా లోకేశ్ విభిన్నశైలిని చూసిన వారికి ఎవరికైనా త్వరలోనే ఆయన కీలక పదవి అధిష్టించే అవకాశముందని అంచనా వేస్తారు. ఎవరైనా అధికారంలో ఉన్నప్పుడు సమస్యలను ఎత్తి చూపేవారిని శత్రువులుగా చూస్తారు. వైసీపీ హయంలో సమస్యలు చెప్పిన వాళ్లపై టీడీపీ ముద్ర వేసి వేధించారు. కానీ ఇక్కడ నారా లోకేశ్ మార్పు చూపిస్తున్నారు. సమస్యలను ప్రస్తావించడాన్ని ఓ సానుకూల విషయంగా చూసి వాటిని పరిష్కరించడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ కోణంలో మన్యంలో సమస్యలపై జాతీయ మీడియా కథనాలు వచ్చినా.. గుంటూరులో డ్రైనేజీ సమస్య గురించి ఓ మహిళ చెప్పినా? ఉద్దేశపూర్వకంగా చేశారని తెలిసినా.. మధ్యాహ్నభోజనం అంశంపై ఓ వీడియోలో విద్యార్థుల ఆగ్రహం గురించి తెలిసినా..ఆయన చాలా పాజిటివ్ గా స్పందించారు. సమస్యల పరిష్కారం కోసం అప్పటికప్పుడు చర్యలు తీసుకున్నారు.సాధారణంగా అధికారంలో ఉన్నవారు తమ వైఫల్యాలను ఎత్తిచూపే వారిని రాజకీయ శత్రువులుగా చూస్తుంటారు. కానీ, ఇప్పుడు నారా లోకేశ్ దానికి విభిన్నంగా వ్యవహరిస్తున్నారు.. తన వద్దకు వచ్చే విమర్శలను, సోషల్ మీడియాలో వచ్చే ఫిర్యాదులను ఆయన ఒక ఫీడ్బ్యాక్ గా స్వీకరిస్తున్నారు. సమస్య ఎక్కడ ఉన్నా, అది ఎవరు చెప్పినా.. దాని వెనుక రాజకీయం ఉందా లేదా అని చూడకుండా పరిష్కారం వైపే అడుగులు వేస్తున్నారు. ఎన్టీఆర్ జిల్లా దేవునిచెరువు పాఠశాలలో మధ్యాహ్న భోజనం నాణ్యత సరిగ్గా లేదని విద్యార్థులు ఆహారాన్ని చెత్తబుట్టలో పోస్తున్న వీడియో వైరల్ అయ్యింది. దీనిపై లోకేష్ స్పందించిన తీరు అందరినీ ఆశ్చర్యప రిచింది. సాధారణంగా ఇలాంటి ఘటనలు జరిగితే సమర్థించుకోవ డానికి ప్రయత్నిస్తారు, కానీ లోకేష్ మాత్రం నిస్సంకోచంగా క్షమా పణలు చెప్పారు. బిడ్డలకు నాణ్యమైన ఆహారం అందకపోవడం నా బాధ్యతారాహిత్యం అని పేర్కొంటూ వెంటనే సంబంధిత ఏజెన్సీని తొలగించి, హెడ్ మాస్టర్ను సస్పెండ్ చేయించారు. ఒక మంత్రి స్థాయి వ్యక్తి బహిరంగంగా క్షమాపణలు చెప్పడం రాజకీయాల్లో అత్యంత అరుదైన విషయమని కూడా అంటున్నారునారా లోకేశ్ విషయంలో కూటమి పార్టీల మధ్య కూడా భిన్నాభిప్రాయాలు ఏమీ లేనట్లే కనిపిస్తుంది. నారా లోకేశ్ పర్యవేక్షణలోనే పరిపాలన నడుస్తుం దని మిత్రపక్షాలైన జనసేన, బీజేపీలకు తెలుసు. కానీ వారు మాత్రం దానిని పాజిటివ్ గానే తీసుకుంటున్నారు. ఎటూ జరిగేది అదేనని, అత్యధిక స్థానాలతో అధికారంలో ఉన్న టీడీపీలో నాయకత్వ బాధ్యతను ఎవరికి అప్పగించాలన్నది ఆ పార్టీ నేతల ఇష్టమన్న అభిప్రాయానికి వచ్చేసినట్లు కనిపిస్తుంది. లోకేష్ అనుసరిస్తున్న ఈ సరికొత్త పంథాను జనసేన నాయకుడు, ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు కూడా మనస్ఫూర్తిగా ప్రశంసించారు. విమర్శలను స్వీకరించి, వాటిని పరిష్క రించే విషయంలో నారా లోకేశ్ చూపిస్తున్న పరిణతి రాజకీయాల్లో గొప్ప మార్పుకు సంకేతమని ఆయన పేర్కొన్నారు.

# గ్రామ, పట్టణాల అభివృద్ధి లక్ష్యం కావాలి !

గ్రామాలు, పట్టణాల ఎన్నికలు పూర్తిక ఆవడంతో ఇక అభివృద్ధిపై దృష్టి పెట్టాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి సాగించే బాధ్యత సిఎం రేవంత్పై ఉంది. ఎన్నికల్లో ఎన్ని రాజకీయాలు చేసినా, అభివృద్ధి విషయంలో సమన్వయంతో అందరినీ కలుపుకుని పోవాల్సి ఉంటుంది. రానున్నది వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని ముందుకు సాగాల్సి ఉంది. మంచినీరు, పారిశుద్యం లాంటి సమస్యలు రాజ్యమేలుతున్నాయి. గ్రామస్థాయిలో అవినీతి విపరీతంగా ఉంది. పంచాయితీ వ్యవహారాలను, మున్సిపల్ వ్యవహారాలను పారదర్శకంగా సాగించాలి. పూర్తిస్థాయి కంప్యూటీకరణతో పనులను వేగంగా జరిగేలా చూడాలి. ఎందుకంటే అవినీతిరహిత, పారదర్శక పాలన అన్నది గ్రామాల నుంచే ప్రారంభం కావాలి. మున్సిపాలిటీల్లో కూడా పారదర్శక విధానాలకు పెద్దపీట వేయాలి. మంచినీరు, పారిశుధ్య పనులకు ప్రాధాన్యం ఇవ్వాలి. నిధుల విడుదలలో కూడా రాజకీయాలు లేకుండా చూడాలి. గ్రామాభివృద్ధిలో సర్పంచ్ ల పాత్ర అత్యంత కీలకం. నూతనంగా ఎన్నికైన సర్పంచ్లకు, మున్సిపల్ ఛైర్మన్లకు పాలనా పరమైన అవగాహన కల్పించాలి. ఇప్పటికే పంచాయతీల సర్పంచ్లకు విడతల వారీగా శిక్షణ అందిస్తున్నారు. మున్సిపల్ ఛైర్మన్లకు, వైఎస్ ఛైర్మన్లకు కూడా శిక్షణ అందించాలని సిఎం నిర్ణయించారు. అందువల్ల పాలనా పరంగా ప్రజలకు సేవ చేసేలా శిక్షణ ఇవ్వాలి. చేయిచాపే విధానాలకు స్వస్తిపలకాలి. ఈ విషయంలో వారికి కఠినమైన ఆదేశాలు ఇవ్వాలి. పంచాయతీరాజ్ చట్టం, గ్రామాభివృద్ధి కార్యక్రమాల అమలు విధానం, ఆర్థిక నిర్వహణ, సామాజిక బాధ్యతలు, పారదర్శక పాలన అంశాలపై సవివరంగా మార్గనిర్దేశం చేస్తున్నారు. సర్పంచ్లు గ్రామంలో జరుగుతున్న ప్రతీ అభివృద్ధి కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్లాలని సూచించారు. ఇకపోతే కొత్తగా కొలువుదీరిన మున్సిపల్ పాలకవర్గాలకు సమస్యలు స్వాగతం పలుకుతున్నాయి. ఇచ్చిన హామీలను నెరవేర్చడం సవాల్గా మారనుంది. పట్టణాల్లో ముఖ్యంగా పారిశుధ్య నిర్వహణ అధ్వానంగా మారింది. పట్టణాల్లో రోడ్లు, డ్రైనేజీలు కంపుకొడుతున్నాయి. అనేక వార్డుల్లో తాగునీటి సమస్యల నెలకొన్నది. విలీన గ్రామాలు, శివారు పల్లెల్లో కనీస మౌలిక సదుపాయాలు కరువయ్యాయి. మున్సిపాలిటీల్లో పాలన గాడి తప్పింది. మౌలిక సదుపాయాలను కల్పించడంలో అధికార యంత్రాంగం ఘోరంగా విఫలమైంది. మరోపక్క పట్టణాలో విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. అనుమతులు లేకుండా నిర్మాణాలను చేపడుతున్నా, పట్టణ ప్రణాళికశాఖ అడ్డుకోలేకపోతున్నది. పట్టణంలో అభివృద్ధి పనులకు నిధులు మంజూరైనా, పనులు ప్రారంభంకాక పోవటంతో అభివృద్ధికి నోచుకోవడంలేదు. మరోపక్క పారిశుద్ధ్య నిర్వహణ పనులు సక్రమంగా చేపట్టడం లేదు. ఇన్ని సమస్యలు, సవాళ్ల మధ్య కొత్త పాలకవర్గం బోధన్ మున్సిపాలిటీలో పాలనా పగ్గాలు చేపట్టింది. వీధి కుక్కల బెడద గ్రామాలు మొదలు, పట్టణ్నాల వరకు ఉంది. కోతుల సమస్య అత్యంత దారుణంగా ఉంది. వీటి నివారణకు చర్యలు తీసుకోవాల్సి ఉంది. లేకుంటే ఇదో పెద్ద సమస్యలుగా పరిణమించడం ఖాయం. దోమలు విజృంభిస్తున్నాయి. దీనికితోడు అంటువ్యాధుల బెడద ఉంది. మిషన్ భగీరథ పేరుతో ఊదరగొట్టినా పాత మంచినీటి పథకాలకే కొత్తగా పేరు పెట్టారు. ఎక్కడా సక్రమంగా మంచినీటి వ్యవస్థ లేకుండా పోయింది. తాగునీటి సమస్య తీవ్రంగా ఉండడంతో పలు పట్టణాల్లో కొత్తగా వెలసిన శివారు కాలనీలకు తాగునీరు అందడంలేదు. తరచుగా తాగునీటి పైప్లైన్లు పగిలిపోతున్నాయి. తాగునీటి లీకేజీలను అరికట్టడం మున్సిపాలిటీలకి సమస్యగా మారింది. ఈ దశలో తాగునీటి సమస్య పరిష్కారం కోసం 'అమృత్ 2.0' పథకం కింద పనులు చేపట్టి త్వరితగతిన పూర్తిచేయాల్సి ఉంటుంది. కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో ఈ పనులు నత్తనడకన జరుగుతున్నాయి. వచ్చే వేసవినాటికి తాగునీటి పైప్లైన్ల ఏర్పాటు పూర్తిచేయాల్సిన బాధ్యత కొత్త పాలకవర్గంపై ఉంది. పెద్ద గ్రామాలను మున్సిపాలిటీలుగా మార్చారు. పలు శివారు గ్రామాలను కలిపేసారు. మున్సిపాలిటీలో పదేండ్ల క్రితం చుట్టుపక్కల ఉన్న గ్రామాలు విలీనమయ్యాయి.అక్కడి ప్రజలపై పన్నుల భారం పెరిగిందే తప్ప, అందుకు తగిన అభివృద్ధి పనులు చేపట్టడం లేదు. ముఖ్యంగా పట్టణ శివారుల్లోని కాలనీలు కనీసం రోడ్లు, డ్రైనేజీలకు నోచుకోవడం లేదు. శ్మశాన వాటికల సమస్య తీవ్రంగా ఉంది. పట్టణాల్లో కొన్నిచోట్ల దాతల సహకారంతో పునర్నిర్మించినా వందలవేల సంఖ్యలో శ్మశాన వాటికలు అధ్వా న్నంగా ఉన్నాయి. ఇకపోతే ఇంటింటికీ చెత్త సేకరణ రోజు విడిచి రోజు జరుగు తున్నప్పటికీ, ఈ సేకరణ సక్రమంగా జరగడంలేదు. పారిశుధ్య కార్మికుల కొరత, సరిపడా చెత్త వాహనాలు లేకపోవడం ఇందుకు కారణం. పెద్ద రోడ్లను శుభ్రపరిచే స్వీపింగ్మెషిన్లను రంగంలోకి దింపాల్సి ఉంది.

# తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయండి

**ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ,తెలంగాణ ఉద్యమకారుల సంఘం వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి తెలంగాణ ఉద్యమ కారుల వెల్ఫేర్ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు పి వెంకట్ రాంరెడ్డి పిడమర్తి రవి ని సన్మానించిన వెంకట్ రాంరెడ్డి ,కౌన్సిలర్ దిలీప్ కుమార్, విద్యార్థి నేత జాంగారి రవి**







షాద్ నగర్ లో ప్రొఫెసర్ జయ శంకర్ విగ్రహం వద్ద తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం కర పత్రాన్ని స్థానిక ఉద్య మ కారుల తో కలిసి విడుదల చేసిన పిడమర్తి రవినమస్తే భారత్ షాద్ నగర్ జూన్10:జూన్ 21న నిర్వహించ తలపెట్టిన తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం కరపత్రాన్ని స్థానిక ఉద్యమ కారుల ఆధ్వర్యంలో ఈరోజు షాద్ నగర్ బ్లాక్ ఆఫీస్ ముందు ప్రొఫెసర్ జయ శంకర్ గారి విగ్రహనికి పూలమాలలు వేసి నివాళి అర్పించి జయశంకర్ విగ్రహం ముందు విడుదల చేసిన ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ తెలంగాణ ఉద్యమకారుల సంఘం వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి గారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూతెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇటి స్థలం పింఛన్ గుర్తింపు కార్డు ఇవ్వాలని ప్రధాన డిమాండ్ తో జూన్ 21న ఇందిరాపార్క్ హైదరాబాదులో ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ శతాబ్ద కాలంలో అతిపెద్ద ఉద్యమం జరిగింది అంటే అది కేవలం ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమం మాత్రమే, అంత పెద్ద ఉద్యమానికి నాయకత్వం వహించిన తెలంగాణ ఉద్యమ వీరులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నాం. అదేవిధంగా ప్రాణాలు కోల్పోయిన అమరులకు ఘనమైన నివాళులు అర్పిస్తున్నాం.తెలంగాణ ఉద్యమకారుల సంఘం ఆధ్వర్యంలో స్వరాష్ట్రం కోసం ప్రాణాలు తిరిగించి ఉద్యమించిన ఉద్యమకారులందరినీ గౌరవించుకోవడానికి తెలంగాణ ఉద్యమకారుల సమ్మేళనం నిర్వహిస్తున్నాం. గత దీ=ా ప్రభుత్వంలో తెలంగాణ ఉద్యమకారులకు సముచిత స్థానం దక్కలేదు ఏదో కొంతమందికి చిన్న చిన్న పదవులు ఇచ్చిన ముఖం చాటేశారు తప్ప తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పని చేసిన విద్యార్థి ఉద్యమ నాయకులకు కార్మికులకు తగిన ఫలాలు దక్కలేదు అలాంటి సందర్భంలో ప్రజా ప్రభుత్వం పాలనలోకి వచ్చిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులను గుర్తించాలని కేశవరావు గారి ఆధ్వర్యంలో కమిటీ వేసి గుర్తింపు చర్యలు చేపట్టడం జరిగింది ఈ చర్యను తెలంగాణ ఉద్యమకారుల సంఘం ఆహ్వానిస్తుంది. అదే సమయంలో తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వేలాదిమంది ఉద్యమకారుల పైన పోలీసు కేసు కాకపోవడం వల్ల ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న అందరికీ ఉద్యమకారులకు ఇవ్వవలసిన దక్కవలసిన ఫలాలు దక్కకుండా పోతావేమో అనే అపోహములో అందరమూ ఉన్నాము,ఇలాంటి అపోహల ఉన్న సందర్భంలో ఉద్యమకారులు అంత సంఘటితమై వారి హక్కుల కోసం పోరాడాల్సిన సమయం ఆసన్నమైనది. తెలంగాణ రాష్ట్ర కోసం వారి వారి స్థాయిలో ఉద్యమం చేసిన వారిని అందరిని గుర్తించి తెలంగాణ ఉద్యమకారులకు దక్కవలసిన ఫలాలను అందించే బాధ్యత తెలంగాణ ఉద్యమకారుల సంఘంపై ఎంతైనా ఉంది అని అన్నారు తెలంగాణ ఉద్యమకారుల ప్రధానమైన డిమాండ్స్1) ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం కేటాయించాలి2) ఇల్లు కట్టుకోవడానికి ఆర్థిక సహాయం చేయాలి.3) ఉద్యమకారులకు గుర్తింపు కార్డు ఇవ్వాలి.4) ఉద్యమకారులకు పింఛన్ ఇవ్వాలి.ఈ నాలుగు ప్రధానమైన డిమాండ్తో అప్పటి తెలంగాణ విద్యార్థి ఉద్యమ రథసారథి విద్యార్థి జేఏసీ చైర్మన్, తెలంగాణ ఉద్యమకారుల సంఘం వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి ఆధ్వర్యంలో అనేక మంది మంత్రులకు కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది అదేవిధంగా మీడియా సమావేశాలు నిర్వహించి ఈ మూడు డిమాండ్లను చెప్పడం జరిగింది కావున తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులందరూ పిడమర్తి రవి గారి ఆధ్వర్యంలో ఉద్యమకారులకు రావలసిన ఈ న్యాయమైన వాట గురించి తమ గొంతులు వినిపించ వలసిందిగా విజ్ఞప్తి చేశారు, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం తన మంత్రి పదవిని త్యాగం చేసి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి ఊపిరి పోసి, తెలంగాణ ఉద్యమకారుల సంఘానికి మొదటి నుంచి ప్రాధాన్యత ఇస్తూ తెలంగాణ ఉద్యమకారుల సమస్యలు పరిష్కరిస్తున్న రాష్ట్ర పురావస్తు, సంస్కృతిక, ఎక్సైజ్ మరియు పర్యాటక శాఖ మంత్రివర్యులు గౌరవనీయులు జూపల్లి కృష్ణారావు గారిని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆహ్వానించడం జరుగుతుంది జూన్ 21 2026 నాడు ఇందిరా పార్క్ లో వేలాదిమంది తెలంగాణ ఉద్యమకారులతో తెలంగాణ ఉద్యమకారుల సమ్మేళనం నిర్వహించడం జరుగుతుంది కావున ఈ కార్యక్రమానికి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులంతా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు,తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను గుర్తించి వారికి గుర్తింపు కార్డు ఇవ్వాలని అదేవిధంగా సంక్షేమ పథకాలను అందించాలని ప్రజా ప్రభుత్వంలో సముచిత స్థానం కల్పించాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలోమాజీ జెడ్పీటీసీ సభ్యుడు తెలంగాణ ఉద్యమ కారుల వెల్ఫేర్ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పి వెంకట్ రాంరెడ్డి, కౌన్సిలర్ దిలీప్ కుమార్, మాజీ వైస్ ఎంపీపీ మాంగులాల్ నాయక్, విద్యార్థి నేత జాంగారి రవి, ఉద్యమ కారుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, మేకల వెంకటేష్, రవి కుమార్ గౌడ్,బి ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు బోరెళ్ళి సురేష్, రహీమ్,నేతలు కుడుముల మల్లేష్, ప్రసాద్, సిందం విటలయ్య,శేఖర్ గౌడ్, సింగపాగ శివ, సమెల్,రామకృష్ణ, చింటు తదితరులు పాల్గొన్నారు.

# జనావాసాల మధ్య అక్రమ బోరు తవ్వకంపై ఉద్రిక్తత

**- ప్రభుత్వ బోరుకు 10 మీటర్ల దూరంలో కొత్త బోరు తవ్వకానికి స్థానికుల అడ్డుకట్ట**

**- అధికారుల జోక్యంతో పనులు నిలిపివేత.. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిక**

**- కాలనీవాసుల ఆందోళనతో సంఘటన స్థలానికి చేరుకున్న ప్రజాప్రతినిధులు**

**- వాల్టా చట్టాన్ని ఉల్లంఘిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని రెవెన్యూ అధికారుల స్పష్టం**



**కుత్బుల్లాపూర్, జూన్ 10 ( నమస్తే భరత్ ):**జనావాసాల నడుమ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా బోరు తవ్వకాలు చేపట్టేందుకు చేసిన ప్రయత్నం స్థానికుల నిరసనతో నిలిచిపోయింది. ప్రజల తాగునీటి అవసరాలను తీర్చేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన బోరుకు అత్యంత సమీపంలో మరో బోరు తవ్వేందుకు యజమాని ప్రయత్నించడంతో సంజీవయ్య నగర్ కాలనీలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. చివరకు స్థానికుల ఆందోళన, ప్రజాప్రతినిధుల జోక్యం, రెవెన్యూ అధికారుల హెచ్చరికలతో బోరు తవ్వకాలను నిలిపివేశారు. కాలనీలో ప్రజల నీటి సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం సుమారు 12 సంవత్సరాల క్రితం 6 అంగుళాల బోరును ఏర్పాటు చేసింది. అయితే అదే బోరుకు కేవలం 10 మీటర్ల దూరంలో మరో 6 అంగుళాల బోరు తవ్వేందుకు యజమాని చర్యలు ప్రారంభించడంతో స్థానికులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న కాలనీ అధ్యక్షుడు యాదగిరి సంఘటన స్థలానికి చేరుకుని పనులను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే ఉన్న ప్రభుత్వ బోరుకు సమీపంలో మరో బోరు తవ్వడం వల్ల భూగర్భ జలమట్టాలు తగ్గిపోయే ప్రమాదం ఉందని, కాలనీలోని ప్రజల తాగునీటి అవసరాలపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న ఈ తవ్వకాలను అధికారులు వెంటనే అడ్డుకోవాలని కోరారు. స్థానికుల అభ్యంతరాలను పట్టించుకోకుండా బోరు తవ్వకాలను కొనసాగించేందుకు యజమాని ప్రయత్నించడంతో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. ఈ క్రమంలో రవి కుమార్ యాదవ్, యువ నాయకుడు గంగాధర్, కాశి విశ్వనాధ్, విజయ్ కుమార్ యాదవ్, స్థానిక కాలనీ మహిళలు పెద్ద ఎత్తున ముందుకు వచ్చి బోరు తవ్వకాలను అడ్డుకున్నారు. అంతేకాకుండా సంఘటన స్థలం వద్ద నిరసన వ్యక్తం చేశారు. స్థానికుల ఫిర్యాదు మేరకు బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు దేవరకొండ శ్రీనివాస్ సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ప్రజల అభ్యంతరాలు, నీటి సమస్యలపై ఆందోళనలను పరిగణనలోకి తీసుకుని అక్రమ బోరు తవ్వకాలను వెంటనే నిలిపివేయాలని యజమానికి సూచించారు. దీంతో అక్కడ నెలకొన్న ఉద్రిక్తత కొంతవరకు తగ్గింది. అనంతరం సమాచారం అందుకున్న ఎమ్మార్వో కార్యాలయ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. ప్రభుత్వ నిబంధనలు, వాల్టా చట్టాన్ని ఉల్లంఘిస్తూ బోరు తవ్వకాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అవసరమైతే క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు బోరు తవ్వకాలకు ఉపయోగిస్తున్న వాహనాలను సీజ్ చేస్తామని స్పష్టం చేశారు. అధికారుల హెచ్చరికలతో బోరు తవ్వకాలకు వచ్చిన యంత్రాలు, వాహనాలు అక్కడి నుంచి వెళ్లిపోయాయి. దీంతో కొంతసేపు ఉద్రిక్తంగా మారిన వాతావరణం సద్దుమణిగింది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, భూగర్భ జలాల పరిరక్షణ కోసం ప్రభుత్వం తీసుకొచ్చిన నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలని, వాల్టా చట్టాన్ని ఉల్లంఘించే వారిపై ఎలాంటి ఉపేక్ష ఉండదని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు యాదగిరి, రవి కుమార్ యాదవ్, యువ నాయకుడు గంగాధర్, కాశి విశ్వనాధ్, విజయ్ కుమార్ యాదవ్, కాలనీ మహిళలు, పలువురు స్థానికులు పాల్గొన్నారు."భూగర్భ జలాల రక్షణ అందరి బాధ్యత"జనావాసాల మధ్య విచక్షణారహితంగా బోర్లు తవ్వడం వల్ల భూగర్భ జలాలపై తీవ్ర ప్రభావం పడే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలను కచ్చితంగా అమలు చేయడంతో పాటు అక్రమ బోరు తవ్వకాలను అరికట్టాలని, భవిష్యత్ తరాలకు నీటి వనరులను కాపాడేందుకు అధికారులు మరింత కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

## రంగారెడ్డి జిల్లా ఫరూక్ నగర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం



**- రంగారెడ్డి జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫరూక్ నగర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం**

**- ప్రమాణ స్వీకారోత్సవం షాద్ నగర్ పట్టణ కేంద్రం పద్మశాలి భవన్ లో నిర్వహించారు.**

**- ముఖ్య అతిధిగా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**నమస్తే భారత్ షాద్ నగర్ జూన్ 10:**ఫరూఖ్ నగర్ మండల్ ఐ ఫోకస్ ఫోటో ఛ వీడియో గ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.రాష్ట్ర మీడియా చైర్మన్ శేఖర్ గౌడ్ రాష్ట్ర అసోసియేషన్ చేస్తున్న కార్యక్రమాల గురించి కుటుంబ భరోసా నిర్వహణ గురించి,ఫోటోగ్రాఫర్ల సమస్యలను ఎమ్మెల్యే కి వివరించగా ఎమ్మెల్యే శంకర్ సంతోషం వ్యక్తం చేస్తూ ఫరూక్ నగర్ అసోసియేషన్ కు అన్ని రకాలుగా




తన సహాయ సహకారాలుఉంటాయని ,ఫోటోగ్రాఫర్ల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్తానని తెలియజేశారు. అనంతరం జిల్లా అధ్యక్షులు శివ లింగం గౌడ్ ఫరూఖ్ నగర్ ఫోటో వీడియో గ్రాఫర్ అధ్యక్షులు ఎంజాల రాజు, ప్రధాన కార్యదర్శి జుట్టు అనిల్ కోశాధికారి బాలా కృష్ణ,ఉపాధ్యక్షులు సిరాజ్ ఛ జగన్, కుటుంబ భరోసా ఇన్చార్జి గా గంగాధర్ చేత ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ కార్యక్రమంలో ఫరూక్ నగర్ మండల్ ఫోటో ఛ వీడియో గ్రాఫర్స్ మరియు ఇతర మండలాల ఫోటోగ్రాఫర్స్ ఛ వీడియో గ్రాఫర్స్ పాల్గొనడం జరిగింది.

# గడపగడపకు బీజేపీ.. 21వ రోజుకు సంకల్పయాత్ర

**- జేఎన్ఎన్‌యూఆర్ఎం కాలనీలో ఇంటింటికీ చేరిన పార్టీ నాయకులు**

**- కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన**







**కుత్బుల్లాపూర్, జూన్ 10 ( నమస్తే భరత్ ):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాజులరామారం డివిజన్ పరిధిలో భారతీయ జనతా పార్టీ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న "గడపగడపకు బీజేపీ -- సంకల్పయాత్ర" విజయవంతంగా 21వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా జేఎన్ఎన్‌యూఆర్ఎం కాలనీలో బుధవారం నిర్వహించిన కార్యక్రమానికి బీజేపీ నాయకురాలు కొల్లు మాధవి ముఖ్య అతిథిగా హాజరై పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం గాజులరామారం డివిజన్ మాజీ కార్పొరేటర్, బీజేపీ తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ సెల్ కో–కన్వీనర్ రావుల శేషగిరి నాయకత్వంలో పార్టీ శ్రేణులు కాలనీలోని ప్రతి ఇంటిని సందర్శించి ప్రజలతో మమేకమయ్యారు. కేంద్రంలోని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు. అలాగే కేంద్ర ప్రభుత్వ పథకాల సమాచారంతో కూడిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి ఫలాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే సంకల్పయాత్ర ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, పార్టీ సిద్ధాంతాలను ప్రతి ఇంటికి చేర్చేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సాయినాథ్ నేత, రచ్చ చక్రధర్, యాదగిరి యాదవ్, నరేష్ గౌడ్, రమాదేవి, సరోజిని, మురళి, సిద్ధిరాములు, సత్యనారాయణ, కార్తీక్ తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. జేఎన్ఎన్‌యూఆర్ఎం కాలనీకి చెందిన ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమానికి మద్దతు తెలిపారు.

## రైతులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న అడవి పందులు

శాయంపేట : హన్మకొండ జిల్లా, శాయంపేట మండలంలోని రైతులకు అడవి పందులు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ముఖ్యంగా పత్తిపాక గ్రామంలో వీటి బీభత్సం రోజురోజుకు పెరుగుతోంది.




గ్రామానికి చెందిన రైతు రావుల ఇంద్రసేనారెడ్డి సాగు చేసిన రెండు ఎకరాల మొక్కజొన్న పంటను అడవి పందులు పూర్తిగా నేలమట్టం చేశాయి. రాత్రి వేళల్లో గుంపులుగా పొలాల్లోకి దూసుకొస్తున్న అడవి పందులు పంటను పీకి, తొక్కి పాడుచేస్తుండటంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎంతో కష్టపడి సాగు చేసిన మొక్కజొన్న పంట కోతకు దగ్గరలో ఉండగా ఇలా నాశనం కావడం వల్ల రైతులకు భారీగా నష్టం వాటిల్లిందని వాపోతున్నారు. వరుస ఘటనలతో గ్రామంలోని ఇతర రైతులు కూడా భయాందోళనకు గురవుతున్నారు. అడవి పందులు తరచూ పొలాల్లోకి రావడంతో తమ పంటలకూ ఇదే పరిస్థితి వస్తుందేమోనని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పంటలను కాపాడుకోవడానికి రాత్రంతా పొలాల్లో కాపలా కాస్తూ ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని చెబుతున్నారు. అడవి పందుల సమస్యను అరికట్టేందుకు సంబంధిత అటవీ శాఖ, వ్యవసాయ శాఖ అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. అలాగే నష్టపోయిన రైతుకు ప్రభుత్వం తక్షణమే పంట నష్టపరిహారం అందించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# పారిశుధ్య సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

**- హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ డీజీఎం శ్రీవాణిని కోరిన గుబ్బల లక్ష్మీనారాయణ, ఆలూరి వెంకట శేషాచారి**

**- ఎస్సార్ నాయక్‌నగర్‌లో పగిలిన డ్రైనేజీ లైన్‌తో తీవ్ర ఇబ్బందులు.. త్వరలో సమస్య పరిష్కారానికి హామీ**



కొంపల్లి, జూన్ 10 ( నమస్తే భరత్ ); ప్రతినిధి: కొంపల్లి సర్కిల్ పరిధిలోని కుత్బుల్లాపూర్ జోనల్ కార్యాలయంలో హెచ్ఎండ బ్ల్యూఎస్ఎస్‌బీ డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీవాణిని కలిసి పారిశుద్య, డ్రైనేజీ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని స్థానిక నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ, ఆలూరి వెంకట శేషాచారి విజ్ఞప్తి చేశారు. సుభాష్‌నగర్ డివిజన్‌లోని ఎస్సార్ నాయక్‌నగర్ ప్రాంతంలో ఇంటి నంబర్లు 5-247,248 సమీపంలో కొద్ది రోజుల క్రితం డ్రైనేజీ పైప్‌లైన్ పగిలిపోవడంతో మురుగునీరు రోడ్డుపైనే నిల్వ ఉండి తీవ్ర దుర్వాసన వెదజల్లుతోందని వారు వివరించారు. దీంతో ఆ ప్రాంత ప్రజలు, కాలనీవాసులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని తెలిపారు. ఈ సమస్యను స్థానికంగా నివసిస్తున్న ఎయిర్ ఫోర్స్ శ్రీనివాస్ దృష్టికి తీసుకురాగా, ఆయనతో పాటు సీనియర్ నాయకుడు గుబ్బల



లక్ష్మీనారాయణ, ఎస్సార్ నాయక్‌నగర్ మాజీ అధ్యక్షుడు ఆలూరి వెంకట శేషాచారి, మాజీ అధ్యక్షుడు బొబ్బ ప్రసాద్ తదితరులు సంబంధిత ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం సమస్య తీవ్రతను డీజీఎం శ్రీవాణి దృష్టికి తీసుకెళ్లి వెంటనే పరిష్కార చర్యలు చేపట్టాలని కోరారు. వారి వినతికి స్పందించిన శ్రీవాణి, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిశీలించి త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అవసరమైతే పగిలిన డ్రైనేజీ లైన్ స్థానంలో కొత్త పైప్‌లైన్ ఏర్పాటు చేసే అంశాన్ని కూడా పరిశీలిస్తామని తెలిపారు. అదేవిధంగా కొంపల్లి పరిధిలోని మరికొన్ని ప్రాంతాల్లో నెలకొన్న డ్రైనేజీ సమస్యలను కూడా నాయకులు ఆమె దృష్టికి తీసుకురాగా, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని శ్రీవాణి హామీ ఇచ్చినట్లు తెలిపారు. స్థానిక ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని డ్రైనేజీ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలని కాలనీవాసులు కోరుతున్నారు. అధికారులు తక్షణ చర్యలు తీసుకుని పారిశుధ్య పరిస్థితులను మెరుగుపర్చాలని వారు విజ్ఞప్తి చేశారు.

## హోండా యాక్టివా వర్సెస్ టీవీఎస్ జూపిటర్..ఏది కొంటె బెస్ట్!




భారత ఆటో మొబైల్ మార్కెట్లో అనేక వాహనాలు అమ్ముడవుతుంటాయి. ఇక ద్విచక్ర వాహనాల విషయానికి వస్తే కస్టమర్లకు అనేక ఎంపికలు అందుబాటులో ఉన్నాయి. ఈ క్రమంలో చాలామంది రెండు ప్రముఖ స్కూటర్లైన హోండా యాక్టివా 125, టీవీఎస్ జూపిటర్ 125 లలో దేనిని కొనాలో ఆందోళనలో ఉంటారు. ప్రస్తుతం ఈ రెండూ వాహనాలు ఇండియాలో 125ఛె స్కూటర్ విభాగంలో ప్రధాన పోటీదారులుగా ఉన్నాయి. ఇప్పుడు ఈ స్కూటర్ల ధర, ఫీచర్లు, పనితీరు, మైలేజ్ పరంగా ఏది కొంటె బెటర్ గా ఉంటుందో ఈ ఆర్టికల్ ద్వారా తెలుసుకుందాం.

హోండా యాక్టివా 125 వర్సెస్ టీవీఎస్ జూపిటర్ 125: ధర చాలా నగరాల్లో టీవీఎస్ జూపిటర్ 125 కంటే హోండా యాక్టివా 125 ధర ఎక్కువగా ఉంది. వివిధ వేరియంట్ల కోసం యాక్టివా 125 ధర రూ.91,128 నుండి ప్రారంభమవుతుంది. అయితే జూపిటర్ 125 ధర వేరియంట్ నగరాన్ని బట్టి రూ.75,000 నుండి రూ.87,000 వరకు ఉంటుంది. హోండా యాక్టివా 125 వర్సెస్ టీవీఎస్ జూపిటర్ 125: ఇంజిన్, పనితీరు యాక్టివా 125లో 123.92ఛె ఎయిర్-కూల్డ్ ఇంజిన్ ఉంది. ఇది సుమారుగా 8.31 హార్స్‌పవర్, 10.5 చీఎ టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఇక జూపిటర్ 125లో 124.8ఛె ఎయిర్-కూల్డ్ ఇంజిన్ ఉంది. ఇది గరిష్టంగా 8.44 హార్స్‌పవర్, 10.5 చీఎ టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. రెండు స్కూటర్లూ జుఖ ట్రాన్స్‌మిషన్‌ను ఉపయోగిస్తాయి.

యాక్టివా 125ఛె ఇంజన్ లీటరుకు సుమారు 60 కిలోమీటర్ల మైలేజీని అందిస్తుంది. టెస్ట్ డ్రైవ్ టైమ్ లో టీవీఎస్ జూపిటర్ 125 ప్రకటించిన మైలేజ్ లీటరుకు సుమారు 57 కిలోమీటర్లుగా ఉంది. అయితే నడిపే శైలి, లోడ్‌ను బట్టి మైలేజీ మారుతూ ఉంటుంది. హోండా యాక్టివా 125 వర్సెస్ టీవీఎస్ జూపిటర్ 125: ఫీచర్లు హోండా యాక్టివా 125లో ఎల్ఈడీ లైటింగ్, ఉన్నత శ్రేణి మోడళ్లలో కనెక్టివిటీతో కూడిన డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్, ఇంధన సామర్థ్యం కోసం హోండా అడ్వాన్స్‌డ్ ఐడ్లింగ్ స్టాప్ సిస్టమ్ వంటి ఫీచర్లు ఉన్నాయి. మరోవైపు..టీవీఎస్ జూపిటర్ 125 స్మార్ట్‌కనెక్ట్‌తో సహా అనేక వేరియంట్లలో లభిస్తుంది. ఇది కనెక్టివిటీ ఫీచర్లు, యూఎస్‌బి ఛార్జింగ్, మెరుగైన సౌకర్యాన్ని అందిస్తుంది. ఇది తన సెగ్మెంట్‌లోనే అతిపెద్దదైన 33 లీటర్ల అండర్‌సీట్ స్టోరేజ్‌ను కూడా అందిస్తుంది.

## ఒక్కసారి ఛార్జ్ చేస్తే 118 కి.మీ.రేంజ్..

ఇండియాలో ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన విభాగం వేగంగా అభివృద్ధి చెందుతోంది. ఈ నేపథ్యంలో గ్రీవ్స్ ఎలక్ట్రిక్ మొబిలిటీ కొత్త ఆంపియర్ మాగ్నస్ నియో ఎలక్ట్రిక్ స్కూటర్‌ను విడుదల చేసింది. దీని ఎక్స్-షోరూమ్ ధర రూ.86,999. ఈ కొత్త మోడల్ పాత వెర్షన్ కంటే రూ.2,099 ఎక్కువ ఖరీదైనది.అయితే, కంపెనీ రోజువారీ వినియోగానికి సులభతరం చేసేలా అనేక మార్పులు చేసింది. కొత్త ఆంపియర్ మాగ్నస్ నియోలో 3.5-అంగుళాల ాజణ ఇన్స్ట్రుమెంట్ క్లస్టర్ ఉంది. ఇది స్పీడ్, బ్యాటరీ శాతం, ఇతర సమాచారాన్ని సులభంగా యాక్సెస్ చేయడానికి వీలు కల్పిస్తుంది. ఇందులో ాజుణ హెడ్‌లైట్, టెయిల్‌ల్యాంప్, ఇండికేటర్లతో సహా పూర్తి ాజుణ లైటింగ్ సెటప్ కూడా ఉంది. ఈ స్కూటర్‌లో ఖాదీ ఛార్జింగ్ పోర్ట్ కూడా ఉంది. దీని ద్వారా ప్రయాణంలో మొబైల్ ఫోన్‌ను ఛార్జ్ చేసుకోవచ్చు. ఇది సీటు కింద 22-లీటర్ల ఉపయోగకరమైన స్టోరేజ్‌ను కూడా అందిస్తుంది. కంపెనీ ఈ స్కూటర్‌లోని సీటును అప్‌డేట్ చేసింది. ఈ కొత్త సీటు సుదూర ప్రయాణాలలో కూడా రైడర్‌కు మరింత సౌకర్యాన్ని అందించేలా రూపొందించారు. దీని ఎర్గోనామిక్ డిజైన్ రైడింగ్‌ను సులభతరం చేస్తుంది. తక్కువ అలసట కలిగిస్తుంది. మెరుగైన బ్యాలెన్స్ ఆంపియర్ మాగ్నస్ నియో ఇప్పుడు 10-అంగుళాల వెనుక చక్రాన్ని కలిగి ఉంది. దీని ఫలితంగా సీటు ఎత్తు 777 మిమీకి చేరింది. ఇది మునుపటి స్థాయి కంటే 25 మిమీ తక్కువ. దీనివల్ల హైట్ తక్కువ ఉండే రైడర్‌లకు కూడా ఈ స్కూటర్‌ను నడపడం సులభం అవుతుంది. అంతేకాకుండా, స్కూటర్ బరువు 5 కిలోలు తగ్గింది. ఇప్పుడు దీని బరువు 103 కిలోలు.



## ముందుంది.. డీజిల్ ధరల వాత!



**ఎన్నికలయ్యాక పెరగొచ్చని ట్రక్కు యజమానుల అంచనా పశ్చిమాసియా ఉద్రిక్తతల ప్రభావం**

ఇరాన్‌పై అమెరికా - ఇజ్రాయెల్ యుద్ధం నేపథ్యంలో అంతర్జాతీయంగా చమురు ధరలు గణనీయంగా పెరిగాయి. ఉద్రిక్తతలకు ముందు బ్యారెల్ చమురు ధర 70 డాలర్ల లోపు ఉండగా.. ప్రస్తుతం 95 డాలర్ల సమీపంలో ఉంది. ఇటీవల 100 డాలర్లు మించింది కూడా. మన దేశీయ చమురు అవసరాల్లో 85% పైగా దిగుమతులే తీరుస్తున్నందున, అధిక ధరల ప్రభావం ఇప్పటికే కనపడుతోంది. దిగుమతుల బిల్లు పెరుగుతుండటంతో.. ఆర్థిక వ్యవస్థ వృద్ధికి ఇది అవరోధంగా నిలవొచ్చు. అయితే ముడిచమురు ధర పెరిగినా, పెట్రోల్-డీజిల్ రిటెయిల్ ధరలను ఇప్పటివరకు ప్రభుత్వం పెంచలేదు. ఫలితంగా ఇంధన రిటెయిల్ విక్రయ సంస్థలు నష్టపోతున్నాయి. పెట్రో ఉత్పత్తులపై ఎక్సైజ్ సుంకాన్ని ప్రభుత్వం తగ్గించినా, ఆ రూపేణ ఈ సంస్థలకు కలిగే ఉపశమనం స్వల్పమే అంటున్నారు. ప్రస్తుత పరిస్థితి మున్ముందూ కొనసాగకపోవచ్చని.. 5 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ పూర్తయ్యాక (ఈనెల 29).. పెట్రోలు, డీజిల్ ధరలను పెంచొచ్చనే ఆందోళనలు వాహన యజమానుల్లో ఉన్నాయి. తమిళనాడు, పశ్చిమబెంగాల్ లాంటి కీలక రాష్ట్రాల ఎన్నిక పూర్తయ్యేవరకే, పెట్రో ధరల పెంపును కేంద్ర ప్రభుత్వం వాయిదా వేస్తుందని అభిప్రాయపడుతున్నారు. ఈ అంచనాలే నిజమై పెట్రోలు, డీజిల్ ధరలను ఇంధన రిటెయిల్ సంస్థలు పెంచితే.. నాలుగేళ్లలోనే ఇది తొలిసారి అవుతుంది. ద్రవ్యోల్బణంపై ఒత్తిడి పెరిగి.. ఆర్థిక వ్యవస్థపైనా భారం పడే అవకాశం ఉంది.

**విక్రయాల్లో పరిమితులు..**

ఇప్పటికే కొన్ని పెట్రోలు బంకుల్లో.. ఒక్కో ట్రక్కుకు ఇంత డీజిల్ మాత్రమే నింపుతామని అనధికారిక పరిమితులు ఉంటున్నాయని ట్రక్కుల యజమానుల సంఘాలు చెబుతున్నాయి. దీంతో తరచు పెట్రోలు బంకుల వద్దకు వెళ్లాల్సి వస్తోందని.. పైగా క్యూలైన్లు పెద్దగా ఉంటుండటంతో, సరకు రవాణాలో జాప్యం జరుగుతోందని అంటున్నాయి. సరఫరాలు తక్కువగా ఉండటమే ఈ పరిస్థితికి కారణమంటున్నారు. ఎన్నికలయ్యాక డీజిల్ ధరలు పెరిగే అవకాశం ఉందని ఆల్ ఇండియా మోటార్ ట్రాన్స్‌పోర్ట్ కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ సభ్యుడు శైలేంద్ర గుప్తా పేర్కొంటున్నారు.

సరఫరాలు లేక ఇప్పటికే 10% ట్రక్కులు నిలిచిపోగా, డీజిల్ ధర పెరిగితే ఈ సంఖ్య 30 శాతానికి చేరొచ్చని అంచనా వేశారు. నెలవారీ డీజిల్ కొనుగోళ్లపై ఇచ్చే డిస్కౌంట్లను కూడా పెట్రోలు బంకులు ప్రస్తుతం ఆపేశాయని వెల్లడించారు.

**అసాధారణ గిరాకీ అందుకే..**

దేశంలో సరకు రవాణా అత్యధికంగా రోడ్డు మార్గంలోనే జరుగుతోంది. ఇందులో ట్రక్కుల ద్వారా జరిగే రవాణానే 70 శాతమని చెబుతున్నారు. దేశ ఆర్థిక వ్యవస్థకు డీజిల్ ఎంత కీలకమో ఇది తెలియజేస్తోంది. ప్రైవేట్ రంగ చమురు విక్రయ సంస్థలైన నయారా ఎనర్జీ ఇప్పటికే ఇంధన ధరలు పెంచగా..

రిలయన్స్ ఇండస్ట్రీస్, దాని భాగస్వామ్య సంస్థ బీపీ బంకులు మాత్రం పెట్రో విక్రయాల్లో పరిమితులు విధిస్తున్నాయని సమాచారం. ప్రభుత్వ రంగ చమురు విక్రయ సంస్థలు ఇలాంటి పరిమితులేవీ ఇప్పటివరకు విధించడం లేదని ఆల్ ఇండియా పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అజయ్ బన్సాల్ చెప్పారు.

ప్రైవేట్ బంకుల్లో పరిమితుల వల్ల.. ప్రభుత్వ రంగ చమురు విక్రయ సంస్థల బంకులకే వాహనాలు దారితీస్తున్నాయి. దీంతో కొన్ని బంకుల్లో పెట్రోలు, డీజిల్ నిల్వలు అయిపోతున్నాయని బన్సాల్ వివరించారు.స్టాండర్డ్ చార్టర్డ్ ఆర్థికవేత్తల

## ఏథర్ రిజ్టా విక్రయాల్లో దూకుడు!



భారతదేశపు ప్రముఖ ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన తయారీ సంస్థ ఏథర్ ఎనర్జీ ఒక ప్రధాన మైలురాయిని సాధించింది. కంపెనీ మొత్తం అమ్మకాలు 600,000 యూనిట్లను అధిగమించాయి. ప్రభుత్వ డేటా ప్లాట్‌ఫామ్ అయిన వాహన్ పోర్టల్ ప్రకారం..ఏథర్ ఇప్పటివరకు మొత్తం 604,997 యూనిట్లను విక్రయించింది. దీనితో ఈ కంపెనీ భారతదేశపు ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన విభాగంలో అగ్ర మూడు కంపెనీలలో ఒకటిగా నిలిచింది. 2018లో మొదలైన ఏథర్ ప్రయాణం, 2022లో వృద్ధి వేగవంతమైంది. ఆ సంవత్సరంలో 51,811 యూనిట్లు అమ్ముడయ్యాయి. తదనంతరం 2023లో మొత్తం అమ్మకాలు 1.26 లక్షల యూనిట్లకు చేరుకున్నాయి. 2025 నాటికీ 201,129 యూనిట్లను విక్రయించి, 2026లో ప్రారంభం నుండి ఏప్రిల్ 22 మధ్య, ఏథర్ 99,159 యూనిట్లను విక్రయించి, బలమైన డిమాండ్‌ను ప్రదర్శించింది.

ఏథర్ అత్యధికంగా అమ్ముడయ్యే స్కూటర్ ఏథర్ రిజ్టా. కంపెనీ మొత్తం అమ్మకాలలో ఇది ఒక్కటే సుమారు 70-75% వాటాను కలిగి ఉంది. కంపెనీ టీవీఎస్ ఐక్యూబ్, బజాజ్ చేతక్ వంటి మోడళ్లతో పోటీ పడటానికి ప్రత్యేకంగా రిజ్టాను ప్రారంభించింది. దీని అతిపెద్ద ప్రత్యేకత దాని బ్యాటరీ-యాజ్-ఎ-సర్వీస్ (డీఘుూ) మోడల్. ఇది వినియోగదారులకు తక్కువ ధరను అందిస్తుంది. దీని ప్రారంభ ఎక్స్-షోరూమ్ ధర సుమారు రూ.1.16 లక్షలు కాగా, డీఘుూ మోడల్‌తో దీని ధర సుమారు రూ.76,000కు తగ్గుతుంది. రాబోయే సంవత్సరాల్లో ఏథర్ భారతదేశం అంతటా తన ఉనికిని బలోపేతం చేసుకోవడానికి సిద్ధంగా ఉందని ఇది స్పష్టంగా సూచిస్తుంది.ఏథర్ ఎనర్జీ ఇప్పుడు తన తయారీ సామర్థ్యాన్ని వేగంగా విస్తరించడానికి కృషి చేస్తోంది.

2018లో మొదలైన ఏథర్ ప్రయాణం, 2022లో వృద్ధి వేగవంతమైంది. ఆ సంవత్సరంలో 51,811 యూనిట్లు అమ్ముడయ్యాయి. తదనంతరం 2023లో మొత్తం అమ్మకాలు 1.26 లక్షల యూనిట్లకు చేరుకున్నాయి. 2025 నాటికీ 201,129 యూనిట్లను విక్రయించి, 2026లో ప్రారంభం నుండి ఏప్రిల్ 22 మధ్య, ఏథర్ 99,159 యూనిట్లను విక్రయించి, బలమైన డిమాండ్‌ను ప్రదర్శించింది. కంపెనీ తన వార్షిక ఉత్పత్తి సామర్థ్యాన్ని 420,000 యూనిట్ల నుండి 1420,000 యూనిట్లకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకుంది. కంపెనీకి హోసూర్‌లో రెండు ప్లాంట్లు ఉన్నాయి. అదనంగా, ఛత్రపతి సంభాజీనగర్‌లో మూడవ ప్లాంట్ నిర్మిస్తోంది. దీని మొదటి దశ 2026 ద్వితీయార్థంలో ప్రారంభమవుతుందని అంచనా! వేగంగా విస్తరిస్తున్న నెట్‌వర్క్ ఏథర్ దేశవ్యాప్తంగా తన సేవా కేంద్రాలను వేగంగా విస్తరిస్తోంది. కంపెనీకి ఇప్పుడు 700కు పైగా టచ్‌పాయింట్లు ఉన్నాయి. కేవలం 2026లోనే, కంపెనీ తన నెట్‌వర్క్‌ను 277 నుండి దాదాపు 500 టచ్‌పాయింట్లకు విస్తరించింది. రాబోయే సంవత్సరాల్లో ఏథర్ భారతదేశం అంతటా తన ఉనికిని బలోపేతం చేసుకోవడానికి సిద్ధంగా ఉందని ఇది స్పష్టంగా సూచిస్తుంది.

## ఆండ్రాయిడ్ యూజర్లకు షాక్.. వాట్సప్ నిలిపివేత..?

వాట్సాప్ యూజర్లకు చేదు వార్త.. ఈ నుంచి ఆండ్రాయిడ్ ఫోన్లలో వాట్సప్ సేవలు నిలిపివేయబడతాయని సమాచారం. అయితే అది అన్ని ఫోన్లకు కాదు. ఆండ్రాయిడ్ వెర్షన్ 5.0 లేదా అంతకంటే పాత వెర్షన్‌లో వాట్సప్ పని చేయదు. 8 నుంచి ఆయా వెర్షన్లకు వాట్సప్ తన సపోర్ట్ నిలిపివేయనుంది. పాతతరం స్మార్ట్ ఫోన్లకు కొత్త తరహా ఫీచర్లను అందించడం కష్టతరమవుతున్న నేపథ్యంలో వాట్సప్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

వాబీటా ఇన్ఫో ప్రకారం.. 8 నుంచి ఆండ్రాయిడ్ 6.0 లేదా ఆపై వెర్షన్లలో మాత్రమే వాట్సప్ అందుబాటులో ఉండదన్నమాట. ఈ మార్పుల వల్ల ప్రభావితమయ్యే యూజర్లకు వాట్సప్ ఇప్పటికే అలర్ట్ నోటిఫికేషన్లు పంపిస్తోంది. అప్పటిలోగా చాట్ హిస్టరీని గూగుల్ డ్రైవ్‌లో లేదా ఇతర డివైజ్‌లో బ్యాకప్ చేసుకోవాలని సూచిస్తోంది. వాట్సప్ మెసెంజర్‌తో పాటు వాట్సప్ బిజినెస్ కూడా నిలిచిపోనుంది. ఈ మార్పు కేవలం ఆండ్రాయిడ్ ఫోన్లకు మాత్రమే. ఆండ్రాయిడ్ వెర్షన్ 5.0 లేదా అంతకంటే పాత వెర్షన్‌లో వాట్సప్ పని చేయదు. 8 నుంచి ఆయా వెర్షన్లకు వాట్సప్ తన సపోర్ట్ నిలిపివేయనుంది. పాతతరం స్మార్ట్ ఫోన్లకు కొత్త తరహా ఫీచర్లను అందించడం కష్టతరమవుతున్న నేపథ్యంలో వాట్సప్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

వాబీటా ఇన్ఫో ప్రకారం.. 8 నుంచి ఆండ్రాయిడ్ 6.0 లేదా ఆపై వెర్షన్లలో మాత్రమే వాట్సప్ అందుబాటులో ఉండదన్నమాట. ఈ మార్పుల వల్ల ప్రభావితమయ్యే యూజర్లకు వాట్సప్ ఇప్పటికే అలర్ట్ నోటిఫికేషన్లు పంపిస్తోంది. ఐఒఎస్ విషయానికొస్తే.. ఐఒఎస్ 15.1 లేదా ఆపై వెర్షన్‌లో వాట్సప్ యథావిధిగా పని చేస్తుంది.



## 2026 రేంజ్ రోవర్ 'స్పోర్ట్ ఆటోబయోగ్రఫీ' లాంచ్



బ్రిటిష్ ఆటోమొబైల్ తయారీ సంస్థ ల్యాండ్ రోవర్ తన కొత్త లగ్జరీ ఎస్‌యూవీ అయిన రేంజ్ రోవర్ ఆటోబయోగ్రఫీని భారతదేశంలో విడుదల చేసింది. ఈ కారు ధర రూ.1.60 కోట్లు (ఎక్స్-షోరూమ్). ముఖ్యంగా, కంపెనీ ఇప్పుడు ఈ మోడల్‌ను భారతదేశంలోనే అసెంబ్లింగ్ చేస్తూ, దాని ధరను అందుబాటులో ఉంచుతోంది. ఈ ఎస్‌యూవీ 3.0-లీటర్ పెట్రోల్, డీజిల్ ఇంజన్‌లతో అందుబాటులో ఉండగా, 4.4-లీటర్ ఎ8 ఇంజన్ మోడల్ మాత్రం కంప్లీట్ ఇంపోర్ట్ (జదీఖ)గా విక్రయానికి రానుంది. ఆటోబయోగ్రఫీ ప్రీమియం డిజైన్‌ను కలిగి ఉంది. ఇందులో శాటిన్ బ్లాక్ ఫినిషింగ్‌తో కూడిన 22-అంగుళాల ఫోర్జ్ అల్లాయ్ వీల్స్ ఉన్నాయి. ఎరుపు రంగు బ్రేక్ కాలిపర్‌లు, ప్రత్యేకమైన ఆటోబయోగ్రఫీ బ్యాడ్జ్ దీనికి మరింత ప్రత్యేకతను ఇస్తాయి. సాఫ్ట్-క్లోజ్ డోర్లు, డైనమిక్ ఎక్స్‌టీరియర్ ప్యాక్ వంటి ఫీచర్లు దీని లగ్జరీని మరింత పెంచుతాయి. ఇతర ఫీచర్లలో జెస్చర్ కంట్రోల్‌తో కూడిన పవర్డ్ టెయిల్‌గేట్, హీటెడ్, ఆటో-డిమ్మింగ్ ా=ఎవీలు (సైడ్ మిర్రర్స్) ఉన్నాయి.కలర్ ఆప్షన్ల ఈ కారు బోరాస్కో గ్రే, ఒస్టుని పెర్ల్ వైట్, శాంటోరిని బ్లాక్, కార్పాతియన్ గ్రేతో సహా అనేక రంగులలో లభిస్తుంది. అధునాతన సాంకేతికత, గొప్ప డ్రైవింగ్ అనుభవం ఈ ఫ్లాగ్‌షిప్ ాఖఎ అనేక అధునాతన సాంకేతికతలతో కూడి ఉంది. ఎలక్ట్రానిక్ యాక్టివ్ డిఫరెన్షియల్, టార్క్ వెక్టరింగ్, ఆల్-వీల్ స్టీరింగ్, టెర్రైన్ రెస్పాన్స్ ప్రోగ్రామ్ వంటి ఫీచర్లు అందించారు. డైనమిక్ ఎయిర్ సస్పెన్షన్, డైనమిక్ రెస్పాన్స్ ప్రో సిస్టమ్‌లు డ్రైవింగ్‌ను సున్నితంగా, సౌకర్యవంతంగా చేస్తాయి. కొత్త రేంజ్ రోవర్ ఆటోబయోగ్రఫీ 3.0-లీటర్ పెట్రోల్, డీజిల్ ఇంజన్‌ల ఎంపికతో అందుబాటులో ఉంది. డీజిల్ ఇంజన్ 346 ఎష్ట్రజూ, 700 చీఎ టార్క్‌ను ఉత్పత్తి చేయగా, పెట్రోల్ ఇంజన్ 394 ఎష్ట్రజూ, 550 చీఎ టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. రెండు ఇంజన్‌లు 8-స్పీడ్ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్‌తో వస్తాయి. పనితీరు ఈ ఎస్‌యూవీ కేవలం 5.5 సెకన్లలో 0 నుండి 100 నిఎ/ష్ట్ర వేగాన్ని అందుకోగలదు. దీని గరిష్ట వేగం 242 నిఎ/ష్ట్ర. 4.4-లీటర్ ఎ8 ఇంజన్ 522 ఎష్ట్రజూ, 750 చీఎ టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఈ వెర్షన్ కేవలం 4.5 సెకన్లలో 100 నిఎ/ష్ట్ర వేగాన్ని అందుకుంటుంది.

# యువనేతలకు పోటీ చేసేదెక్కడ..!

నెల్లూరు: వైసీపీ 20 నెలలుగా అధికారం కోల్పోయామనే బాధ వెంటాడుతూనే ఉంది. మళ్లీ పవర్‌లోకి వస్తామా? ఫీల్డ్‌లోకి దిగి పనిచేస్తే పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయో? లేదో? అనే డైలమా కంటిన్యూ అవుతోంది. ఓవైపు వైసీపీ లీడర్లు..క్యాడర్..డైలమాలో ఉంటే..కొన్ని చోట్ల టికెట్ ఫైట్ నడుస్తుంది. మరికొన్ని చోట్ల నడిపించే నాయకుడు లేక క్యాడర్ అయోమయంలో పడిపోయిందట. ఇక కొందరు ముఖ్యనేతల పరిస్థితి ఇంకా గమ్మత్తుగా ఉందట. పేరు గొప్పగా ఉన్నా చెప్పుకోవడానికి తమకంటూ ఓ నియోజకవర్గం లేకుండా పోయిందని మధన పడుతున్నారట.వైసీపీకి చెందిన పలువురు యువనేతలు అయితే అధినేత నిర్ణయం కోసం ఆశగా ఎదురుచూస్తున్నారట. గత ఎన్నికల్లో ఎక్కడ పోటీ చేయాలని ఆదేశిస్తే అక్కడ పోటీ చేశాం. అప్పుడు అధికారం ఉంది గెలుస్తామనే ధీమా ఉండేది. ఇప్పుడు అపోజిషన్‌లో ఉన్నామ్. అసలే పరిస్థితులు బాలేవు. పైగా ప్రతిపక్షంలోకి వచ్చి 20 నెలలు గడిచిపోయింది. ఎన్నికలకు ఇంకా మూడేళ్ల టైమ్ ఉన్నా జమిలి ఎలక్షన్స్ వచ్చే అవకాశం ఉంటుంది. అందుకే త్వరగా ఏదో ఒక నియోజకవర్గానికి ఇంచార్జ్‌గా నియమిస్తే వెళ్లి అక్కడ పనిచేసుకుంటామంటూ అర్జీలు పెట్టుకుంటున్నారు పలువురు ఫ్యాన్ పార్టీ లీడర్లు. అప్పటిలోగా రాజకీయంగా అడుగు తీసి అడుగు వేయాలంటే ఆలోచించే పరిస్థితిని ఫేస్ చేస్తున్నారట. తమకంటూ ఓ నియోజకవర్గం లేకుండా పోయిందన్న భావనలో ఉన్నారటవిజయవాడ తూర్పు నియోజకవర్గంలో దేవినేని అవినాష్ యువ నాయకుడిగా దూకుడు ప్రదర్శిస్తున్నారు. కూటమిపై విమర్శనాస్త్రాలు సంధిస్తూ..బలమైన కౌంటర్ ఇస్తూ నిలదొక్కుకునే ప్రయత్నం చేస్తున్నారు. పైగా కమ్మ సామాజికవర్గంలో అంతో ఇంతో మద్దతున్న నేత. కానీ వచ్చే ఎన్నికల్లో ఆయన ఎక్కడి నుంచే పోటీ చేస్తారు? అంటే..ఇప్పటికైతే నో క్లారిటీ. దీంతో ఆయన ఎటువైపు అడుగు వేయాలన్నది తేల్చుకోలేకపోతున్నారట. విజయవాడ ఎంపీగా పోటీ చేయాలని కొంతసేపు..కాదు పెనమలూరు నియోజకవర్గం ఇస్తామని మరోసారి..మచిలీపట్నం నుంచి పోటీ చేయించే యోచన అంటూ ఇంకోసారి లీకులు ఇస్తుండటంతో దేవినేని అవినాష్ సందిగ్ధంలో పడ్డారట.ఇక విజయవాడ పశ్చిమలో పోతిన వెంకట మహేష్, వెల్లంపల్లి శ్రీనివాస్ ఇద్దరిలో ఎవరికి టికెట్ ఇస్తారో తెలియని పరిస్థితి. అటు నెల్లూరు సిటీ మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ అయితే సైలెంట్ మోడ్‌లో ఉన్నారు. గత ఎన్నికల్లో ఆయనను నరసరావుపేట ఎంపీగా పోటీ చేయించారు. కానీ ఆయన అక్కడ ఓడిపోయారు.

దీంతో మళ్లీ తిరిగి తన సొంత నియోజకవర్గానికి వెళ్లాలనుకుంటున్నారు.కానీ అక్కడ గత ఎన్నికల్లో పోటీ చేసి ఓడిన అడాల ప్రభాకర్‌రెడ్డి మళ్లీ టికెట్ ఆశించే అవకాశం ఉందంటున్నారు. దీంతో తిరిగి సొంత సెగ్మెంట్ నుంచి పోటీ చేయడంపై అనిల్‌కుమార్ యాదవ్‌కు అధిష్టానం నుంచి అభయం దక్కలేదంటున్నారు. అటు గుడివాడ అమర్‌నాథ్ తనను గాజువాక ఇంచార్జ్‌గా నియమించడంపై అసంతృప్తిగా ఉన్నారట.ఇలా గత ఎన్నికల్లో నియోజకవర్గాలు మార్చి అధిష్టానం మరో చోటు నుంచి పోటీ చేయించిన నేతలంతా పొలిటికల్ ఫ్యూచర్‌పై డైలమాలో ఉన్నారట. వచ్చే ఎన్నికల్లో ఎక్కడి నుంచి పోటీ చేయాలనే దానిపై క్లారిటీ లేకపోవడంతో లైమ్‌లైట్‌లో ఉండేందుకు ఇష్టపడట్లేదట. ఏదో ఒక నియోజకవర్గ ఇంచార్జ్‌గా ఇప్పటినుంచే పని చేసుకుం టూపోతేనే పట్టు సాధించే అవకాశం ఉంటుందని..లేకపోతే గత ఎన్నికల లాగా లాస్ట్ మూమెంట్‌లో నియోజకవర్గాలు మారిస్తే కష్టమే అంటున్నారు ఫ్యాన్ పార్టీ లీడర్లు. రాష్ట్రవ్యాప్తంగా చాలామంది నేతలు జగన్ నిర్ణయం కోసం ఎదురుచూస్తున్నారట. నియోజకవర్గ ఇంచార్జ్‌లు, కీలక నేతలు పోటీ చేసే స్థానాలపై వైసీపీ అధినేత ఎప్పుడు డెసిషన్ తీసుకుంటారోనన్నది సస్పెన్స్‌గా మారింది.




## ప్రభుత్వ జూనియర్ కళాశాలకు పూర్వ విద్యార్థి ప్రింటర్ బహుకరణ..

ఏన్కూర్: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నాడు చదువుకున్న కళాశాల స్థితిగతులు ఏవిధంగా ఉంది, అని చూడటానికి వచ్చిన విద్యార్థికి కళాశాలలో ప్రింటర్ లేక ఇబ్బందులకు గురవుతున్నామని ప్రిన్సిపాల్ ద్వారా తెలుసుకున్న పూర్వ విద్యార్థి గంగవరపు రమేష్ ఆన్లైన్లో ప్రింటర్ ఆర్డర్ చేసి పదివేల రూపాయలు విలువగల ప్రింటర్‌ను ఆన్లైన్ ద్వారా అందజేశాడు. దీంతో కళాశాలకువచ్చిన ప్రింటర్‌ను జూనియర్ అసిస్టెంట్ యం.లావణ్య ప్రింటర్ను అందుకున్నారు. కళాశాల ప్రిన్సిపల్ ఎం.సింహాచలం కోరిక మేరకు పూర్వ విద్యార్థి రమేష్ తక్షణమే ప్రింటర్ ఆన్లైన్ ద్వారా ఇప్పించడంతో కళాశాల సిబ్బంది,ఆధ్యాపక, ఆధ్యాపకేతర బృందం, పూర్వ విద్యార్థి రమేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. గత 30 ఏళ్ల క్రితం చదువుకున్న కళాశాలను గుర్తుంచుకొని, తనకు చేతనైనంత రీతిలో స్పందించినందుకు పలువురు అభినందించారు.

# మళ్లీ గుడివాడ రాజకీయాల్లోకి నాని

విజయవాడ, : మాజీ మంత్రి కొడాలి నాని గుడివాడ రాజకీయాల్లోకి మళ్లీ ఎంట్రీ ఇచ్చారు. సుదీర్ఘ విరామం తర్వాత క్రియాశీల రాజకీయ కార్యక్రమంలో ప్రత్యక్షమయ్యారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసీపీ చేపట్టిన కోటి సంతకాల ప్రజా ఉద్యమంలో ఆయన పాల్గొన్నారు. గతంలో కోర్టు వాయిదాలకు.. ముందస్తు బెయిల్ షరతుల్లో భాగంగా పోలీస్ స్టేషన్లలో సంతకాలు పెట్టడానికి వచ్చి వెళ్లిపోయేవారు. కానీ ఈ సారి రాజకీయ కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చారు.మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకిస్తూ వైసీపీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న కొడాలి నాని, గవర్నర్‌కు అందించే వినతిపత్రంలో సంతకం చేశారు. ఆ తర్వాత, వినతి పత్రాలను జిల్లా కమిటీకి అందించే పార్టీ శ్రేణుల ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమానికి విచ్చేసిన పార్టీ శ్రేణులతో కొడాలి నాని మాట్లాడారు. రాష్ట్రంలోని పేద విద్యార్థులకు వైద్య విద్య అందాలనే మంచి సంకల్పంతో మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలల ఏర్పాటుకు పునాదులు వేశారని కొడాలి నాని తెలిపారు. వైసీపీ పాలనలో ఐదు కళాశాలలు పూర్తి అయ్యాయన్నారు. మరో ఐదు కళాశాలల నిర్మాణం తుది దశకు చేరుకున్నాయని కానీ వాటిని పూర్తి చేయలేదన్నారు. పేద ప్రజలు, విద్యార్థులకు ఉపయోగపడే ప్రభుత్వ మెడికల్ కళాశాలలు, హాస్పిటల్స్ ప్రైవేటీకరణ దుర్మార్గపు చర్య అని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న కుట్రను అడ్డుకోవాలంటే మాజీ సీఎం జగన్ ప్రజలతో కలిసి పోరాటాన్ని మొదలుపెట్టారని కొడాలి వివరించారు. తమ ఉద్యమానికి ప్రజల నుంచి చక్కటి స్పందన వచ్చిందని కొడాలి నాని ప్రకటించారు. ప్రజల విజ్ఞప్తులను దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజాభిష్టానికి అనుకూలంగా వ్యవహరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తెలిపారు. ఉద్యమంలో తమ సేకరించిన వినతి పత్రాలను వైసీపీ అధినేత జగన్ నాయకత్వంలో గవర్నర్‌కు అందజేయనున్నట్లు మాజీ మంత్రి కొడాలి నాని పేర్కొన్నారు. కొడాలి నాని ప్రభుత్వం మారగానే తీవ్ర సమస్యలు ఎదుర్కొంటారని అనుకున్నారు. కానీ ఆయన గుడివాడకు రాకుండా ఉండటంతో పాటు గుండెనొప్పితో ఆస్పత్రిలో చేరి ఆపరేషన్ చేయించుకున్నారు. ముంబైలో ఓపెన్ హార్ట్ సర్జరీ జరిగింది. దీంతో ఆయన కోలుకోవడానికి సమయం పట్టింది. రెడ్ బుక్ లో మొదటి పేరు కొడాలి నానితే ఉంటుందని టీడీపీ వర్గాలు చెబుతూ ఉంటాయి. ఆయన వైసీపీ అధికారంలో ఉన్న ఐదు సంవత్సరాల పాటు విపరీతమైన భాషను ఉపయోగించేవారు. ఇప్పుడు ఆయన పూర్తిగా ఆరోగ్యంగా ఉండటంతో..టీడీపీ క్యాడర్ కూడా రెడ్ బుక్ మళ్లీ రెడీ అవుతుందని నమ్ముతున్నారు .

# గ్రేటర్ హైదరాబాద్ ఆఫీసులోనే నీళ్లు ల్లేవ్..?

హైదారబాద్: హైదరాబాద్‌ను విశ్వనగరంగా మారుస్తాం, ఇంటింటికీ 24 గంటల మంచినీరు ఇస్తాం అని ప్రగల్భాలు పలికే గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పెద్దలకు.. సొంత ఆఫీసులో నీటి కష్టాలు తీర్చడం చేతకావడం లేదు. నగర ప్రజల దాహార్తిని తీర్చాల్సిన బల్దియా ప్రధాన కార్యాల యంలోనే గత రెండు రోజులుగా తీవ్ర నీటి ఎద్దడి నెలకొంది.ట్యాంక్ బండ్ పక్కన ఠీవిగా కనిపించే ఈ పరిపాలనా భవనంలో బుధవారం మధ్యాహ్నం మొదలైన నీటి సమస్య గురువారం రాత్రి వరకు పరిష్కారం కాకపోవడంతో అధికారులు, సిబ్బంది, సందర్శకులు అల్లాడిపోయారు. జీహెచ్ఎంసీ హెడ్ ఆఫీసులో గ్రౌండ్ ఫ్లోర్ నుంచి ఏడవ అంతస్తు వరకు నీటి సరఫరా వ్యవస్థ కుప్పకూలింది. మోటార్లు మొరాయించాయో, పైపులైన్లు పగిలాయో తెలియదు కానీ కార్యాలయంలోని ఏ ఒక్క నల్లాలోనూ చుక్క నీరు రాలేదు. మేయర్ విజయలక్ష్మి, కమిషనర్, అదనపు కమిషనర్లు, విభాగాధిపతులు కొలువుదీరే భవనంలోనే 24 గంటలకు పైగా నీటి సరఫరా నిలి చిపో వడం బల్దియా పనితీరుకు అద్దం పడుతోంది. నీటి సరఫరా లేకపోవడంతోభవనంలోని వాష్‌రూమ్‌లు, టాయిలెట్లు అధ్వానంగా తయారయ్యాయి. నీళ్లు లేక ఫ్లష్‌లు పని చేయక, దుర్వాసన వెదజల్లుతుండటంతో కారిడార్లలో నడవడమే కష్టంగా మారింది. ముఖ్యంగా వందలాదిగా ఉన్న మహిళా ఉద్యోగులు వాష్‌రూమ్‌లకు వెళ్లలేక, బయటకు చెప్పుకోలేక నరకం అనుభవించారు.

అత్యవసర పరిస్థితు ల్లో పక్కనే ఉన్న వేరే భవనాలకు వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడింది.నగర నలుమూలల నుంచి తమ సమస్యల పరిష్కారం కోసం, జనన మరణ ధృవీకరణ పత్రాల కోసం, టౌన్ ప్లానింగ్ పనుల కోసం హెడ్ ఆఫీసుకు వచ్చే సామాన్య జనం పరిస్థితి మరీ దారుణంగా ఉంది.దాహం వేస్తే మంచి నీళ్లు దొరక్క, టాయిలెట్లకు వెళ్లే దారిలేక వృద్ధులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఊరం దరికీ నీళ్లు పోస్తున్నామంటారు.. ఇక్కడేమో గొంతు తడుపుకోవడానికి కూడా దిక్కులేదు అని పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారు.సాధార ణంగా నగరంలో ఎక్కడ నీటి సమస్య వచ్చినా వాటర్ ట్యాంకర్లు పంపించే జీహెచ్ఎంసీ..

తన సొంత ఆఫీసులో నీళ్లు లేకపోతే ప్రత్యా మ్నాయ ఏర్పాట్లు చేయడంలో ఘోరంగా విఫలమైంది. బిల్డింగ్ మెయి ంటెనెన్స్ విభాగం అధికారులు నిమ్మకు నీరెత్తిన ట్లు వ్యవహరిస్తున్నారని ఉద్యోగులు మండిపడుతున్నారు. సమస్య మొదలై 30 గంటలు దాటుతున్నా కనీసం ట్యాంకర్ల ద్వారా అయినా నీటిని నింపే ప్రయత్నం చేయలేదని ఆరోపిస్తున్నారు.

నీటి కొరత కారణంగా ఉద్యోగులు పడ్డ పాట్లు అన్నీ ఇన్నీ కావు. బుధవారం, గురువారం మధ్యాహ్న సమయాల్లో లంచ్ చేద్దామంటే కనీసం చేతులు కడుక్కోవడానికి, ప్లేట్లు శుభ్రం చేసుకోవడానికి కూడా నీళ్లు లేని దుస్థితి నెలకొంది. చాలామంది సిబ్బంది తెచ్చుకున్న లంచ్ బాక్సు లను అలాగే వెనక్కి తీసుకెళ్లారు.

మరికొందరు ఆకలికి తట్టుకోలేక క్యాంటీన్లలో కొనుక్కున్న వాటర్ బాటిళ్ల నీటితో చేతులు కడుక్కుని భోజనం కానిచ్చారు. చిన్న చిన్న అవసరాలకు కూడా బయట నుంచి నీళ్లు కొనుక్కోవాల్సి రావడంతో సిబ్బంది తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.

# వివాదంలో దువ్వాడ శ్రీనివాస్ జంట?



హైదారబాద్: లుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, దివ్వెల మాధురి జంట మరోసారి వార్తల్లోకి ఎక్కారు. అనుమతి లేకుండా మద్యం, హుక్కా పరికరాలతో పార్టీ చేసుకుంటున్నారనే సమాచారంతో ఈ ఆకస్మిక తనిఖీ జరిగిందని తెలుస్తోంది. ఈ ఘటనతో వీరిద్దరూ పోలీసుల అదుపులోకి వెళ్లినట్లు సమాచారం. తెలుగు రాష్ట్రాల్లో ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, దివ్వెల మాధురి జంట గురించి తెలియని వారుండరు. ఇక తాజాగా దివ్వెల మాధురి బిగ్‌బాస్ షోలో పాల్గొని,తన పాపులారి టీని మరింత పెంచు కుంది. ఈ లవ్‌బర్డ్స్ గురించి నిత్యం ఏదో వార్త వస్తూనే ఉంటుంది. ఈక్రమ ంలో తాజాగా దువ్వాడ శ్రీనివాస్,మాధురిలు వివాదంలో చిక్కుకున్నా రు. ఈ జంటను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. మాధురి బర్త్‌డే సందర్భంగా మొయినాబాద్‌లోని ది పెండెంట్ ఫా మ్‌హౌస్‌లో పార్టీ నిర్వహించి... అనుమతి లేకుండా మద్యం తీసుకు ంటున్నారనే సమాచారంతో.. ఎస్‌ఓటీ పోలీసులు దాడి చేసి, వారిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.డిసెంబర్ 12న దివ్వెల మాధురి పుట్టిన రోజు సందర్భం గా మొయినాబాద్‌లోని ది పెండెంట్ ఫామ్‌హౌస్‌లో దువ్వాడ శ్రీనివాస్ రాత్రి పార్టీ నిర్వహించారని తెలుస్తో ంది. అయితే ఈ పార్టీకి ఎలాంటి అనుమతి లేదని సమాచారం. అలానే పార్టీలో మద్యం తో పాటు మత్తు పదార్థాలు కూడా ఉన్నాయని వార్తలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ పార్టీ గురించి స్థానిక పోలీసులకు, ఎస్‌ఓటీ పోలీసులకు అందిన పక్కా సమాచారంతో ఫామ్‌హౌస్‌పై సంయుక్తంగా దాడి చేసి బర్త్‌డే పార్టీని భగ్నం చేశారు. ఎలాంటి అనుమతి లేని 10 విదేశీ మద్యం బాటిళ్లు, ఏడు హుక్కా పరికరాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారని తెలుస్తోంది. ప్రస్తు తం పోలీసులు దువ్వాడ శ్రీనివాస్, దివ్వెల మాధురిలను అదుపు లోకి తీసుకున్నట్లు సమాచారం. 2024 లో ఆయన తన కుటుంబా న్ని విడిచిపెట్టి దివ్వెల మాధురితోకలిసి ఉంటున్నారు. టెక్కలిలోని దువ్వాడ నివాసం ముందు ఆయన భార్యాపిల్లలు ధర్నా చేయడంతో ఈ జంటవ్యవహారం వెలుగులోకి వచ్చింది. ఇకఅప్పటి నుంచి వీరిద్దరూ ఓపెన్‌గా తమ బంధం గురించి మాట్లాడుతున్నారు. బయట ఫంక్షన్లు, కార్యక్రమాలకు జంటగా కలిసే వెళ్తున్నారు.ఇదిలా ఉంటే.. బిగ్‌బాస్ 9 తెలుగుకి దివ్వెల మాధురి వైల్డ్‌కార్డ్ ఎంట్రీగా వెళ్లింది. ముచ్చటగా మూడు వారాల పాటు హౌస్‌లో ఉంది దివ్వెల మాధురి. మొదటి వారం ఆమెని ఎవరూ నామినేట్ చేయలేదు. ఇక రెండో వారం తనే తనూజతో డైరెక్ట్ నామినేషన్ చేయించుకొని, బిగ్‌బాస్ హౌస్ నుంచి ఎలిమినేట్ అయి బయటికొచ్చేసింది. శివాజీకి ఇచ్చిన ఇంటర్వ్యూ,మరో యూట్యూబ్ ఛానెల్ ఇంటర్వ్యూ తెగ వైరల్ అయ్యాయి.

# రుణమాఫీతోనే తెలంగాణలోనే అప్పుల తక్కువ

హైదరాబాద్: ఏపీ,తమిళనాడు, కర్ణాటకలతో పోలిస్తే తెలంగాణ రైతులకు తక్కువగా అప్పులు ఉన్నాయని కేంద్ర ఆర్థికశాఖ వెల్లడించింది. 2025 డిసెంబరు నాటికి తెలంగాణ రైతుల అప్పు రూ.1.75 లక్షల కోట్లుగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన రూ.2 లక్షల రుణమాఫీ వల్లే ఈ లబ్ధి చేకూరిందని రాష్ట్ర ప్రభుత్వ వర్గాలు అంటున్నాయి. మరోవైపు, బహిరంగ మార్కెట్ రుణాల సేకరణలో తెలంగాణ రూ.69,300 కోట్లతో దేశంలోనే మూడో స్థానంలోనిలిచింది.ఏపీ, తమిళనాడు, కర్ణాటకలతో పోలిస్తే.. తెలంగాణలో రైతులకు రుణభారం తక్కువగా ఉందట. ఈ మేరకు కేంద్ర ఆర్థికశాఖ సహాయ మంత్రి పంకజ్ చౌధరి పార్లమెం ట్‌లో వెల్లడించారు. వివిధ రాష్ట్రాల్లో రైతులకు ఉన్న అప్పుల మొత్తంపై తమిళనాడు ఎంపీ ఎ.రాజా లోక్‌సభలో ప్రశ్న అడిగారు. ఆ ప్రశ్నకు ఆర్థికశాఖసహాయ మంత్రి పంకజ్ చౌధరి మం గళవారం లిఖితపూర్వక సమాధానమిచ్చారు.2025 డిసెంబరు 31 నాటికి తమిళనాడు అన్నదాతలపై రూ.5,0 6,290.45 కోట్లు, ఏపీ రైతులపై రూ.3,7 5,254.59 కోట్లు,కర్ణా టక రైతులపై రూ.2,10,244.47 కోట్ల అప్పుల భారం ఉందని వెల్లడించారు. ఇదే సమయంలో తెలంగాణ అన్నదాతలపై మాత్రం రూ.1,75,960.56 కోట్ల అప్పు మాత్రమే ఉందని స్పష్టం చేశారు. ఇక బహిరంగ మార్కెట్ నుంచి రుణాల సేకరణలోతెలంగాణ ప్రభుత్వం మూడో స్థానంలో నిలిచిందని కేంద్రంస్పష్టం చేసింది. 2025-26ఆర్థిక సంవత్సరం తొలి మూడు త్రైమాసి కాల్లో తెలం గాణ రాష్ట్ర ప్రభుత్వం రూ.69,300 కోట్ల అప్పు చేసినట్లు కేంద్ర ఆర్థికశాఖ సహాయమంత్రి పంకజ్ చౌధరి వెల్లడించారు. రాష్ట్రాల రుణాలపై రాజ్యసభలో వైసీపీ సభ్యుడు గొల్ల బాబురావు అడిగిన ప్రశ్నకు ఆయన ఈ మేరకు సమాధానం ఇచ్చారు.మహారాష్ట్ర రూ.99 వేలకోట్లు, తమిళనాడు రూ.95 వేల కోట్లు తర్వాత మార్కెట్ నుంచి అత్యధిక మొత్తం రుణాలు సేకరించిన రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని అన్నారు. ఆ తర్వాతి స్థానాల్లో రాజస్థాన్ రూ.60 వేల కోట్లు, ఆంధ్రప్రదేశ్ రూ.56 వేల కోట్లు రుణాలుసేకరించినట్లు తెలిపారు.తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 2024లో పలు విడతల్లో రుణామాఫీ చేసింది. దాదాపు 25 లక్షల మంది రైతులకు లబ్ధి చేకూరేలా రూ.2 లక్షల వరకు రుణాలను మాఫీ చేశారు. అందుకు రూ.21 వేల కోట్లకుపైగా నిధులు విడుదల చేశారు. ఈ కారణంతోనే దక్షిణాది రాష్ట్రాల్లో తెలంగాణ రైతులకు తక్కువ అప్పులున్నాయని కాంగ్రెస్ ప్రభుత్వ వర్గాలు వెల్లడిస్తున్నాయి. రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని అంటున్నారు. అన్నదాతలను అన్ని విధాలుగా ఆదుకుంటామని చెబుతున్నారు.

# ఏఐతో భవిష్యత్తు..!

నలభై ఆరేళ్ల క్రితం అంటే 1980లో దేశంలో కంప్యూటరీకరణను విస్తరింపచేయాలని ప్రభుత్వం నిర్ణయించగా ఆందోళనలు తలెత్తాయి. 1984 సంవత్సరాన్ని 'యాంటీ కంప్యూటరైజేషన్ సంవత్సరం'గా పరిగణించారు. దీంతో తమ ఉద్యోగాలు పోతాయని, ఆర్థికంగా దెబ్బతింటాయని, దేశంలో తీవ్ర పరిస్థితులు తలెత్తుతాయని కార్మికులు నిరసన ప్రదర్శనలు సాగించారు. అయితే రానురాను డిజిటల్ టెక్నాలజీని అమలు లోకి విస్తారంగా తీసుకురావడంతో సమాజంలోని అన్ని వర్గాల్లో, దేశం మొత్తం మీద ఆలోచనల్లో మార్పురావడం ప్రారంభమైంది. కంప్యూటర్లు, ఆధునిక సాంకేతికత భారీగా ఉద్యోగాలు కల్పిస్తాయని, జీవితంలో అనేక విధాలుగా ఉపయోగపడతాయని నమ్మకం పెరిగింది. ఎఐ (కృత్రిమ మేధ) ఆధునిక ప్రపంచంలో కీలకమైన కేంద్రంగా వర్ధిల్లుతోంది. ఇప్పుడు ఎక్కడ విన్నా ఎఐ గురించే చర్చ వినిపిస్తోంది. మానవ చరిత్రలో ఇప్పటివరకు ఎన్నో పెద్దమార్పులు వచ్చాయి. కానీ ఇప్పుడు ఎఐ అన్నది అత్యంత శక్తివంతమైన, అతి గొప్ప ఆవిష్కరణల్లో ఒకటిగా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో ప్రపంచ సాంకేతిక నాయకత్వంలో భారత్ అగ్రస్థానం సాధించాలన్న లక్షంతో ఢిల్లీలోని భారత్ మండపంలో 'ఎఐ ఇంపాక్ట్ సమ్మిట్' ప్రారంభం కావడం చెప్పుకోదగిన ఘట్టం. ఎఐ యుగం నియమాలు, ప్రమాణాలు, అవకాశాలను రూపొందించడంలో మనదేశం కీలకంగా ఉండాలనే ప్రధాన లక్షంతో ఏర్పాటైన ఈ సదస్సు గురించి ప్రధాని మోడీ ఆశాభావం వ్యక్తం చేశారు. డిజిటల్ సదుపాయాల కల్పన, శక్తివంతమైన స్టార్టప్‌ల ఏర్పాటు, అత్యాధునిక పరిశోధనలు వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాల్లో భారత్ బాధ్యత మరింత పెరగనుందని వెల్లడించడం గమనార్హం. ఇప్పటికే దేశంలో ఆరోగ్య సంరక్షణ, విద్య, వ్యవసాయం, పరిపాలన, వంటి అనేక రంగాల్లో ఎఐ కీలక పాత్ర పోషిస్తోంది. ఇప్పుడు 22 రంగాల్లోని 17 రంగాల కంపెనీలు తమను తాము ఎఐ సాంతికత దిశగా మార్చుకోవలసిన ఒత్తిడి ఎక్కువగా ఉంది. ఎఐతో ఎక్కువ అనుబంధం ఉన్న ఐటి వంటి రంగాల్లో పెద్ద మార్పులు వస్తున్నాయి. మైక్రోసాఫ్ట్ ఎఐ సిఇఒ ముస్తఫా సులేమాన్ వచ్చే 18 నెలల్లో కంప్యూటర్ ఉద్యోగాలన్నీ ఎఐతో భర్తీ అవుతాయని అంచనా వేశారు. ఎఐ వల్ల 2035 నాటికి ప్రపంచ జిడిపి (స్థూల దేశీయోత్పత్తి) లో 15 శాతం పాయింట్లు పెరగవచ్చని ఏడాది క్రితం ప్రైస్ వాటర్ హౌస్ కూపర్స్ అనే సంస్థ అంచనా వేసింది. అంటే ప్రతి సంవత్సరం సుమారు 1 శాతం అదనపు అభివృద్ధి తథ్యమన్న అంచనాలు వెలువడ్డాయి. ఈ సదస్సు ఒక బలీయమైన జాతీయ ఎఐ పర్యావరణ వ్యవస్థను నిర్మించడానికి మాత్రమే ప్రయత్నించకుండా ప్రపంచ దక్షిణార్థ దేశాలను కూడా ఇందులో భాగస్వాములను చేయాలన్న తపన కనిపిస్తోంది. ఆయా దేశాలు కృత్రిమ మేధపై తమ ప్రణాళికలను ఈ వేదికపై వెల్లడించే అవకాశం కనిపిస్తోంది. అయితే ఎఐ ప్రణాళికలకు సంబంధించి భారత్ ముందు అనేక సవాళ్లు ఉన్నాయి. ఈ సాంకేతికతకు కావలసిన కనీస సెమీ కండక్టర్లు లేదా కంప్యూటర్ చిప్‌లు తయారు చేసే సామర్థ్యం ఇంకా భారత్‌కు అలవడలేదు. ప్రస్తుతం దేశంలో ఎఐ సంపూర్ణ సామర్థ్యంతో ఏ కంపెనీ లేదు. అలాగేమెగా డేటా సెంటర్లు లేవు. పాత్రధారులు, నాటకం స్క్రిప్టు, కనీసం వేదిక లేకుండా ఏదైనా నాటకం ఎలా ప్రదర్శించలేరో అలాగే క్షేత్రస్థాయిలో కనీస మౌలిక అవసరాలులేకుండా ఎఐ సాంకేతికతను సాధించడం కష్టతరమే. అయినప్పటికీ ఎఐకి అనుకూలమైన పర్యావరణ వ్యవస్థ గత కొన్నేళ్లుగా ఏర్పడిచిగుళ్లు మొలకెత్తడం ప్రారంభమైంది. రెండేళ్లుగా సెమీ కండక్టర్ల తయారీ అత్యంత నాటకీయంగా ఆవిర్భావమైంది. ఈ ఏడాది జనవరి నాటికి దేశం లోని ఆరు రాష్ట్రాల్లో 10 సెమీ కండక్టర్ తయారీ ప్రాజెక్టులు వచ్చాయని, వీటిలో కొన్ని ఆన్‌లైన్‌లో ఉన్నాయని ప్రభుత్వం అంచనాగా చెబుతోంది. ఇక రెండో అంశం..దేశంలో మెగా డేటా సెంటర్ల ఏర్పాటును ప్రోత్సహించడం గత ఏడాది గూగుల్, అమెజాన్, మైక్రోసాఫ్ట్, డిజిటల్ కనెక్షన్, తదితర ప్రపంచ స్థాయి సాంకేతిక సంస్థలు 2030 వరకు ఎఐ, క్లౌడ్ మౌలిక సదుపాయాల్లో దాదాపు 68 బిలియన్ డాలర్ల వరకు పెట్టుబడులు పెట్టడానికి నిర్ణయం తీసుకున్నాయి.

ఈ మేరకు చిప్ డిజైన్, సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ పర్యావరణం నెలకొల్పేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయనే చెప్పవచ్చు. జెన్‌సెన్ హుయాంగ్, గూగుల్ సిఇఒ సుందర్‌పి చాయ్, తదితరులు భావితరానికి ఎఐ సాంకేతిక కేంద్రంగా భారత్ వర్ధిల్లు తుందని, ఎఐని భారత్ ముందుకు తీసుకెళ్తుందని అభిప్రాయాలతో దృఢమైన విశ్వాసం వెలిబుచ్చడం గమనార్హం. భారత్‌లో మానవ వనరులకు లోటు లేదని, ఎఐ అమలు స్థాయి మరింత ముందుకు వెళ్తుందని చెబుతున్నారు. ఇప్పటికే ఎఐ ఫ్రంట్రన్నర్ చాట్ జిపిటిలో ప్రపంచం మొత్తం మీద రెండో భారీ మార్కెట్‌గా భారత్ ఉంటోందని ఆ సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ సామ్ అల్ట్‌మాన్ అంగీకరించారు. ఎఐ నమ్మదగిన ముఖ్యమైన మార్కెట్‌గా అభివర్ణించారు. ఇవన్నీ ఎఐ సంస్థలకు భారత్ ఆకర్షణీయ కేంద్రంగా మారుస్తున్నాయి. ఏఐ వల్ల పలు ఉద్యోగాలకు పోతాయని ప్రపంచ వ్యాప్తంగా ఎంతోమంది ఆందోళన వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో ప్రముఖ బిలియనీర్, పారిశ్రామిక వేత్త వినోద్ ఖోస్లా సంచలన వ్యాఖ్యలు చేశారు. ఏఐ టూల్స్ రాబోయే ఐదేళ్లలో ఐటీ సేవలు, బీపీఓ ఉద్యోగాలు దాదాపు కనమరుగవుతాయని అంచనా వేశారు.

# భవిష్యత్తును నిర్ణయించే 13 జిల్లాలు..




## సిలిగురి కారిడార్ కీలకం..

కోల్ కత్తా, : రత దేశం యొక్క రాబోయే 20 నుంచి 30 ఏళ్ల భవిష్యత్తును దేశంలోని కేవలం 13 జిల్లాల జనాభా స్వరూప స్వభావాలు నిర్ణయించబోతున్నాయి. ఈ 13 జిల్లాల జనాభా 2.80 లక్షల చదరపు కిలోమీటర్ల భూభాగాన్ని, అది భారత్‌లో ఉంటుందా.. వెళ్లిపోతుందా వేరే దేశం అవుతుందా అన్నది నిర్ధారిస్తుంది. ఈ 2.80 లక్షల చదరపు కిలోమీటర్లు 7 రాష్ట్రాలతో కలిసి ఉన్నాయి. ఈ 13 జిల్లాలు అత్యంత కీలకమైన సిలిగురి కారిడార్ 100 కి.మీ పొడవు. 22 కి.మీ వెడలప్పు ఉన్న ఈ కారిడార్‌కు సమీపంలో అస్సోం, అరుణాచల్ ప్రదేశ్, నాగాలాండ్, మేఘాలయ, మిజోరాం, త్రిపుర రాష్ట్రాలకు చెందిన 13 జిల్లాలు రాబోయే పది ఇరవై ఏళ్లలో భారత దేశంపు భాగ్యాన్ని నిర్ధారించడంతోపాటు ఇండియా మ్యాప్ ఎలా ఉంటుందో డిసైడ్ చేస్తుంది. సిలిగురి 100 కి.మీ. పొడవు, 22 కి.మీ. వెడల్పు కలిగిన చిమటాగా ఈశాన్య భారతంలోని 7 రాష్ట్రాలను దేశ మిగిలిన భాగంతో కలుపుతుంది. ఈ కారిడార్ సమీపంలో బిహార్, పశ్చిమ బెంగాల్, జార్ఖండ్‌లోని 13 జిల్లాలు ఉన్నాయి, ఇవి 2.8 లక్ష చ.కి.మీ. విస్తీర్ణాన్ని కలిగి ఉన్నాయి. ఈ ప్రాంతాల జనాభా మార్పులు ఈశాన్య రాష్ట్రాల భవిష్యత్తును, దేశ మ్యాప్ స్థిరత్వాన్ని ప్రభావితం చేస్తాయి. బిహార్‌లోని అరరియా, పూర్ణియా, కటిహార్, కిషన్‌గంజ్ జిల్లాలు 38?68% ముస్లిం జనాభా కలిగి ఉన్నాయి. బంగ్లాదేశ్‌కు సమీపంలో ఉన్నాయి. మొత్తం జనాభాలో బంగ్లాదేశ్ నుంచి వచ్చినవారే ఎక్కువ. ఇక పశ్చిమ బెంగాల్‌లోని మాల్డా, ముర్షిదాబాద్, ఉత్తర దినాజ్‌పూర్ కూడా ముస్లిం జనాభా కలిగిన దేశాలే. ఉత్తర బెంగాల్‌కు కీలకం, హిందూ?ముస్లిం సమతుల్యం జార్ఖండ్‌కు చెందిన పాకూరు, గోడ్డా, సాహిబ్‌గంజ్, దుమ్కా, జమతారా, దేవఘర్ గిరిజన జిల్లాలు 44 శాతం ఉన్న వీరి జనాభా ఇప్పుడు 22 శాతానికి పడిపోయింది. ఇక ముస్లిం జనాభా 7 శాతం నుంచి 24 శాతానికిపెరిగింది. ఈ జిల్లాల్లో ముస్లిం జనాభా పెరుగుదల బంగ్లాదేశ్ చొరబాటు, సంఘటనా ప్రభావాలతో ముడిపడి ఉంది. 1946 ముస్లిం లీగ్ తీర్మానం ఈ జిల్లాలను బెంగాల్‌లో కలపాలని డిమాండ్ చేసింది. శ్యామాప్రసాద్ ముఖర్జీ ప్రయత్నాలతో హిందూ బలమైన ప్రాంతాలు బెంగాల్‌లో ఉంచబడ్డాయి. 1956 వరకు ఈ ప్రాంతాల్లో విభజన ఉద్రిక్తతలు కొనసాగాయి. పాకిస్తాన్ 1940 నుంచి ఈ జిల్లాలపై కన్ను పెట్టింది. 13 జిల్లాల జనాభా మార్పులు ఈశాన్య రాష్ట్రాల భద్రతను, రాజకీయ శక్తిని ప్రభావితం చేస్తాయి. బీజేపీ బలం తక్కువగా ఉన్న ప్రాంతాల్లో ప్రతిపక్ష ఆధిపత్యం పెరిగే అవకాశం. ఇటీవల బిహార్ నేత ప్రకటనలు సిలిగుడి 'నెక్'ను లక్ష్యంగా చేసుకున్నాయి. 2050 నాటికి భారత్ 170 కోట్ల జనాభాకు చేరుకుంటుంది, ఈ ప్రాంతాలు దానిలో కీలక పాత్ర పోషిస్తాయి. జనాభా అసమతుల్యత భారత్‌లో ఉత్తరదక్షిణ విభేదాలను పెంచుతోంది. ఈశాన్య భద్రతా ప్రణాళికలు, జనాభా నిర్వహణ విధానాలు తప్పనిసరి. రాబోయే జనాభా లెక్కలు ఈ ట్రెండ్‌ను స్పష్టం చేస్తాయి, దేశ ఐక్యత కాపాడటానికి చర్యలు తీసుకోవాలి.

# భారం... భారం..



న్యూఢిల్లీ, : ఇరాన్ – అమెరికా, ఇజ్రాయెల్ యుద్ధం ప్రపంచం మొత్తాన్ని ప్రభావితం చేస్తోంది. హోర్ముజ్ జలసంధిని ఇరాన్ మూసివేయడం, గల్ఫ్ దేశాల్లోయిని ఆయిల్ రిఫైనరీలు, ఎల్‌పీజీ కంపెనీలపై ఇరాన్ చేస్తున్న దాడులతో క్రూడ్ ఆయిల్ సరఫరా, ఎల్‌పీజీ, ఎల్‌ఎన్‌జీ సరఫరాకు అంతరాయం కలిగింది. దీంతో క్రూడ్ ఆయిల్ ధరలు బ్యారెల్‌కు 105 డాలర్లకు చేరింది. దీంతో ప్రపంచంలో అన్ని దేశాలు ఆయిల్ ధరలు పెంచుతున్నాయి. మన దేశంలో గ్యాస్ ధర పెరిగింది. మరోవైపు వంటనూనెతోపాటు చాలా రకాల వస్తువులపై యుద్ధం ప్రభావం పడింది. దేశవ్యాప్తంగా అన్ని రంగాల్లో ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయని, ఇది ప్రజల జీవన ఖర్చులను మరింత భారపడేస్తోందని కాంగ్రెస్ విమర్శించింది. రెండు వారాల్లోనే అనేక కీలక ఉత్పత్తులు, సేవల ధరలు గణనీయంగా పెరిగాయి. ఇది ఆర్థిక విధానాలు, అంతర్జాతీయ మార్కెట్ ప్రభావాల వల్లేనా, లేక ఇతర కారణాలా అనే చర్చకు దారితీసింది. కాంగ్రెస్ పార్టీ తెలిపిన వివరాల ప్రకారం వాణిజ్య సిలిండర్ ధర రూ.100 కుపైగా పెరిగింది. గృహ సిలిండర్ ధర రూ.60 పెరిగింది. వంట నూనెల ధర రూ.10 నుంచి రూ.30 వరకు పెరిగింది. పారిశ్రామిక డీజిల్ లీటర్‌కు రూ.20కిపైగా పెరిగింది. అధిక గ్రేడ్ పెట్రోల్ లీటర్‌కు రూ.2కుపైగా పెరిగింది. ఫుడ్ డెలివరీ సర్వీస్‌లు ఆర్డర్‌కు రూ.2 పెంచాయి. విమాన చార్జీలు రూ.400 నుంచి రూ.2,000 వరకు పెరిగాయి. ప్లాస్టిక్ ప్యాకేజింగ్ సెట్‌కు రూ.30?50 వరకు పెరిగింది. కుకింగ్ అప్లయన్స్‌లు (ఇండక్షన్) ధరలు 35?45% పెరిగాయి. ఇవి రోజువారీ జీవితాన్ని ప్రభావితం చేస్తున్నాయి,

**ఎందుకు పెరిగాయంటే.. :** అంతర్జాతీయ ఆయిల్ ధరలు, డాలర్ విలువ పెరగడం, రూపాయి విలువ పతనం. ధరలు పెరగడానికి ప్రధాన కారణాలు. ప్రభుత్వం ఎక్సైజ్ డ్యూటీలు, సబ్సిడీలు తగ్గించడం వల్ల కూడా ప్రజలపై భారం పడుతోందని కాంగ్రెస్ ఆరోపణ. మరోవైపు, గ్లోబల్ సప్లై చైన్ సమస్యలు, ఇన్‌ఫ్లేషన్ ఒత్తిడి కూడా పాత్ర వహిస్తున్నాయి. రెండేళ్లలో ఇలాంటి ట్రెండ్ కొనసాగుతోంది. ధరల పెరుగుదలపై ప్రభుత్వం ఇంకా అధికారికంగా స్పందించలేదు, కానీ మునుపటి సందర్భాల్లో ట్యాక్స్ కట్స్, సబ్సిడీలు ప్రకటించింది. అయితే, ఇది తాత్కాలిక పరిష్కారాలేనని విమర్శకులు అంటున్నారు. ప్రజలు ఇప్పటికే కిచెన్ బడ్జెట్‌లు దెబ్బతింటున్నాయి. ధరలు నియంత్రించడానికి ప్రభుత్వం లాంగ్?టర్మ్ విధానాలు అవసరం. లేదంటే ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలపై దీని ప్రభావం పడే అవకావం ఉంటుంది.

# ఇక పారిశ్రామిక ప్రగతి పరుగులే

హైదరాబాద్, : రాష్ట్రాన్ని ప్రపంచ స్థాయి పారిశ్రామిక శక్తిగా తీర్చిదిద్దే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం 2026–27 బడ్జెట్‌లో పరిశ్రమలు , ఐటీ శాఖలకు అత్యంత ప్రాధాన్యతనిచ్చింది. ఐటీ రంగానికి నిధులను పెంచుతూ రూ. 875 కోట్లు కేటాయించగా, పరిశ్రమల శాఖకు రూ. 3,490 కోట్లు ప్రతిపాదించింది. కేవలం హైదరాబాద్ పశ్చిమ ప్రాంతానికే పరిమితం కాకుండా, నగరం చుట్టూ ఐటీని విస్తరించేలా 'గ్రిడ్'విధానానికి ప్రభుత్వం పెద్దపీట వేసింది. గ్లోబల్ హబ్ గా హైదరాబాద్: దేశంలోని మొత్తం గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లలో20% హైదరాబాద్‌లోనే ఉండటం విశేషం. గతేడాది కొత్తగా 70 జీసీసీలు ఇక్కడ కొలువుదీరాయి. గూగుల్ వంటి టెక్ దిగ్గజం తన 'సేఫ్టీ ఇంజినీరింగ్ సెంటర్'ను ఇక్కడ నెలకొల్పడం గమనార్హం.

టీ–ఫైబర్ లక్ష్యం: ఇప్పటికే 8,888 గ్రామ పంచాయతీలు, 4,800 ప్రభుత్వ సంస్థలకు హై–స్పీడ్ ఇంటర్నెట్ అందించిన ప్రభుత్వం, ఈ ఏడాది చివరి నాటికి ఆ సంఖ్యను 50 వేలకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఎగుమతుల జోరు: రాష్ట్ర ఐటీ ఎగుమతులు రూ. 3.13 లక్షలకోట్లకుచేరాయి. వీటి ద్వారా 9.39 లక్షలమందికి పైగాఉపాధి లభిస్తోంది. డేటాసెంటర్ ఆధునీకరణకు రూ.100కోట్లు కేటాయించారు.

పారిశ్రామిక ప్రగతి.. కొత్త హబ్‌లు: కొడంగల్ ఇండస్ట్రియల్ పార్క్: పశ్చిమ తెలంగాణలోని కొడంగల్‌ను ప్రధాన పారిశ్రామిక కేంద్రంగా మార్చేందుకు 'మల్టీ పర్పస్ ఇండస్ట్రియల్ పార్క్'ను అభివృద్ధి చేయనున్నారు. రేడియల్ రోడ్–2 సమీపంలో దీనికోసం భూములను సమీకరిస్తున్నారు.

జహీరాబాద్ స్మార్ట్ సిటీ: కేంద్ర సహకారంతో 3,245 ఎకరాల్లో జహీరాబాద్ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ ప్రాజెక్టును వేగవంతం చేస్తున్నారు. జిల్లా కారిడార్లు: హైదరాబాద్ మినహా మిగిలిన 9 ఉమ్మడి జిల్లాల్లో కొత్త పారిశ్రామిక కారిడార్ల అభివృద్ధికి రూ. 146.50 కోట్లు, గ్రామీణ చిన్నతరహా పరిశ్రమలకు రూ. 241.96 కోట్లు కేటాయించారు. హైదరాబాద్‌లో నిర్మిస్తున్న 'యూనిటీ మాల్' కోసం రూ. 173.16 కోట్లు ప్రతిపాదించారు.

ఎగుమతుల్లో రికార్డు వృద్ధి: తెలంగాణ పారిశ్రామిక ఎగుమతులు గతేడాది కంటే 39.30% అద్భుత వృద్ధి సాధించి రూ. 1,61,843 కోట్లకు చేరాయి. దేశవ్యాప్త ఎగుమతుల్లో 4.37% వాటాతో తెలంగాణ 7వ స్థానంలో నిలిచింది. మన రాష్ట్రం నుంచి ప్రధానంగా అమెరికా (23.64%), యూఏఈ (11.74%) దేశాలకు ఔషధాలు, ఏరోస్పేస్, ఎలక్ట్రికల్ పరికరాలు ఎగుమతి అవుతున్నాయి.

భవిష్యత్తు లక్ష్యాలు. 2047 విజన్: డిఫెన్స్, ఏరోస్పేస్ హబ్: హైదరాబాద్‌ను దేశంలోనే అగ్రగామి ఏరోస్పేస్ హబ్‌గా నిలపాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. దీనికోసం 1,500 ఎంఎస్‌ఎంఈలను (ఓూఓఇ) ఒకే గొడుగు కిందికి తీసుకురానుంది.

లైఫ్ సైన్సెస్ పాలసీ: 2026–30 నూతన లైఫ్ సైన్సెస్ విధానాన్ని తీసుకురావడంతో పాటు, జీనోమ్ వ్యాలీని మరో 300 ఎకరాలకు విస్తరించనున్నారు.

మహిళా పారిశ్రామికవేత్తలకు చేయూత: 119 నియోజకవర్గాల్లో మహిళా పారిశ్రామికవేత్తల కోసం ప్రత్యేకంగా 'ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్'లను నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

## సూర్యాపేట జిల్లా మేళ్లచెర్వు నాయబ్ తహశీల్దార్‌పై సస్పెన్షన్ వేటు

సూర్యాపేట : సూర్యాపేట జిల్లా మేళ్లచెర్వు నాయబ్ తహశీల్దార్ శ్రీధర్ నాయక్‌పై సస్పెన్షన్ వేటుపడింది. కుటుంబ సభ్యుల అనుమతి లేకుండా అక్రమంగా పౌతి (సక్సెషన్) నమోదు చేసినందుకు గానూ ఆయన్ను సస్పెండ్ చేశారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఉత్తర్వులు జారీ చేశారు.

విధుల నిర్వహణలో అక్రమాలకు పాల్పడుతూ.. కుటుంబసభ్యుల అనుమతి లేకుండా ఫౌతీ నమోదు చేశారని శ్రీధర్ నాయక్‌పై ఇటీవల ఆరోపణలు వచ్చాయి. వాటిపై విచారణ జరిపిన ఉన్నతాధికారులు.. ఆరోపణలు నిజమేనని నిర్ధారించారు. ఈ నేపథ్యంలోనే శ్రీధర్ నాయక్‌పై చర్యలు తీసుకున్నట్లు ఉత్తర్వుల్లో కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే అధికారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# 21 మీటర్లు దాటితే హై-రైజ్ భవనాలు

హైదరాబాద్, : తెలంగాణ ప్రభుత్వం బిల్డింగ్ రూల్స్‌లో కీలక సవరణలు చేసింది. ఇకపై 21 మీటర్ల పైబడిన వాటినే హై–రైజ్ భవనాలుగా గుర్తిస్తారు. భారీ నిర్మాణాలకు టీడీఆర్ వినియోగాన్ని తప్పనిసరి చేస్తూనే, రోడ్డు వెడల్పును బట్టి అదనపు అంతస్తుల నిర్మాణానికి వెసులుబాటు కల్పించింది. సెట్‌బ్యాక్ నిబంధనలలో 10 శాతం సడలింపునిచ్చింది. పట్టణాల్లో వర్టికల్ గ్రోత్‌ను ప్రోత్సహించాలని నిర్ణయించింది. తెలంగాణలో శరవేగంగా విస్తరిస్తున్న పట్టణీకరణ, భవన నిర్మాణ రంగాన్ని మరింత క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. రియల్ ఎస్టేట్ రంగానికి నూతన జవజీవాలు పోస్తూ.. నిర్మాణ నిబంధనలలో కీలక మార్పులు చేస్తూ మున్సిపల్ పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ జీవో 95ను విడుదల చేసింది. స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేష్ రంజన్ పేరుతో వెలువడిన ఈ ఉత్తర్వులు.. ముఖ్యంగా హై–రైజ్ భవనాలు, టీడీఆర్ వినియోగం, అదనపు అంతస్తుల అనుమతులపై స్పష్టమైన మార్గదర్శకాలను వెలువరించాయి. ప్రభుత్వం తాజా సవరణల ప్రకారం.. భవనాల ఎత్తు విషయంలో స్పష్టతనిచ్చింది. ఇకపై 21 మీటర్లు లేదా అంతకంటే ఎక్కువ ఎత్తు ఉన్న నిర్మాణాలను మాత్రమే 'హై–రైజ్' భవనాలుగా పరిగణిస్తారు. అయితే, సాంకేతిక అవసరాల కోసం నిర్మించే చిమ్నీలు, కూలింగ్ టవర్లు, లిఫ్ట్ మెషిన్ రూములు, వాటర్ ట్యాంకులను ఈ ఎత్తు లెక్కలోకి తీసుకోరు. ఇది నిర్మాణదారులకు సాంకేతిక పరంగా కొంత ఉపశమనం కలిగించనుంది. బదిలీ చేయగల అభివృద్ధి హక్కులవినియోగాన్ని ప్రభుత్వం మరింత తప్పనిసరి చేసింది. 750 నుండి 2000 చదరపు మీటర్ల లోపు విస్తీర్ణం ఉన్న ప్లాట్లలో 18 నుండి 21 మీటర్ల ఎత్తు వరకు నిర్మాణాలు చేపట్టాలంటే టీడీఆర్ వాడటం నిబంధనగా మార్చారు. 10 అంతస్తులకు మించిన భవనాల్లో 10వ అంతస్తు పైబడిన విస్తీర్ణంపై 3 శాతం, అలాగే 20 అంతస్తులు దాటిన భవనాల్లో 20వ అంతస్తు పైబడిన ఏరియాపై 5 శాతం టీడీఆర్ లోడింగ్ ఉండాలి. నిర్మాణ అనుమతి సమయంలోనే 50 శాతం టీడీఆర్ సమర్పించాలి, మిగిలిన 50 శాతాన్ని ఆక్యుపెన్సీ సర్టిఫికేట్ వచ్చే లోపు అందజేయాల్సి ఉంటుంది. నగరాల్లో స్థల లభ్యత తక్కువగా ఉన్న నేపథ్యంలో 'వర్టికల్ గ్రోత్'ను ప్రోత్సహించేందుకు రోడ్డు వెడల్పు ఆధారంగా అదనపు అంతస్తులకు అనుమతినిచ్చారు. 2000 చ.మీ కంటే ఎక్కువ విస్తీర్ణం ఉన్న ప్లాట్లలో 40 అడుగుల రోడ్డు ఉంటే 3 అదనపు అంతస్తులు, 60 అడుగుల రోడ్డు ఉంటే 4 అదనపు అంతస్తులు, 80 అడుగుల రోడ్డు ఉంటే 5 అదనపు అంతస్తుల వరకు నిర్మించుకోవచ్చు. భవనాల చుట్టూ వదిలే సెట్‌బ్యాక్ నిబంధనలలో టీడీఆర్ వినియోగం ద్వారా 10 శాతం వరకు సడలింపు పొందే అవకాశం కల్పించారు. అయితే, భద్రతా కారణాల దృష్ట్యా భవనం చుట్టూ కనీసం 7 మీటర్ల సెట్‌బ్యాక్ ఉండాలనే నిబంధనను మాత్రం కచ్చితంగా పాటించాలి. మాస్టర్ ప్లాన్ రోడ్ల మార్పులు జరిగినప్పుడు కన్వర్షన్ ఛార్జీలు చెల్లించి, దానికి సమానమైన టీడీఆర్‌ను సమర్పించే వెసులుబాటు కూడా కల్పించారు.

# 'ప్రభుత్వం తెలుగు పద్య నాటకాలను ప్రోత్సహించాలి'

## - తెలుగు నాటక సమాజాల సూర్యాపేట జిల్లా అధ్యక్ష కార్యదర్శులు



పెన్‌పహాడ్: ప్రభుత్వం తెలుగు పద్య నాటకాలను ప్రోత్సహించాలని



నాటక సమాజాల సమాఖ్య సూర్యాపేట జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గిలకత్తుల పుల్లయ్య, గుండు వెంకటేశ్వర్లు కోరారు. పెన్‌పహాడ్ మండలం పొట్లపాడు గ్రామంలో సోమవారం రాత్రి శ్రీ సీతారామాంజనేయ స్వామి కళాకారులచే తడకమళ్ల రామచంద్రరావు రచించిన "దమయంతి స్వయంవరం" నాటకాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలుగు పద్య నాటకాలు అంతరించిపోకుండా నేటి కాలపు యువతీ యువకులను ప్రోత్సహించి, కళలకు జీవం పోసే విధంగా పాలకులు తోడ్పడాలని కోరారు. అంతరించిపోతున్న కళలను మళ్లీ ముందుకు తీసుకు రావాలనే సంకల్పంతో ఆనాటి సీనియర్ కళాకారులు నేటి యువతీ యువకులను, బాల బాలికలను ప్రోత్సహిస్తూ చాలా రోజులు కష్టించి ఇలాంటి పద్య నాటకాలు నేర్పించి ప్రదర్శిస్తున్నట్లు తెలిపారు. దీనికి తోడుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా సహకరించాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం కళాకారులను ప్రోత్సహిస్తూ శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాటక సమాజాల సమైక్య జిల్లా మాజీ అధ్యక్షుడు కంబాలపల్లి శ్రీనివాస్. దమయంతి స్వయంవరం నాటక సంగీత దర్శకుడు బాసంపల్లి యాదగిరి, జిల్లా బాల భవన్ సూపరింటెండెంట్ బండి రాధాకృష్ణారెడ్డి, నాటక పాత్రధారులు, ప్రజానాట్య మండలి జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పుల వెంకన్న, సీనియర్ జర్నలిస్టు ధనియాకుల వెంకటేశ్వర్లు, చల్లా సత్యనారాయణ రెడ్డి, బెల్లంకొండ యాదగిరి, బాసంపల్లి జగదీష్, ఏలే నారాయణ, ధనియాకుల సత్యనారాయణ, రాగి భాస్కరాచారి, దాచేపల్లి లక్ష్మి, కందిమళ్ల నాగలక్ష్మి, గుత్తికొండ సుదర్శన్ రెడ్డి, నారాయణ, సత్యనారాయణ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, పద్మావతి, రఘునాథమ్మ, గోధుమల ఈశ్వరమ్మ, చల్లా సంచాక్షరి, చెరుకు కృష్ణయ్య, చల్లా ప్రసీద, నెమ్మని సాంబయ్య, గురులింగాచారి, నరసింహాచారి పాల్గొన్నారు.



## గచ్చిబౌలి, రాయదుర్గంలలో భారీగా పెరిగిన

# ఇళ్ల రిజిస్ట్రేషన్లు

హైదరాబాద్, : హైదరాబాద్ నగరంలో ఇళ్లకు మంచి డిమాండ్ ఉంది. గత ఫిబ్రవరి నెలలో ఇళ్ల రిజిస్ట్రేషన్లు 32 శాతం మేర పెరిగాయి. అధిక విలువ కలిగిన ఇళ్లకు అధికంగా డిమాండ్ ఉన్నట్లు నైట్ ఫ్రాంక్ ఇండియా నివేదిక తెలిపింది. గౌచ్చిబౌలి, రాయదుర్ఘం, నార్సింగి ప్రాంతాల్లో అధిక విలువ ఇళ్ల రిజిస్ట్రేషన్లు నమోదైనట్లు పేర్కొంది. అత్యధికంగా ఒక్క ఫ్లాట్ రూ.8.90 కోట్లు పలికినట్లు తెలిపింది. మరి ఆ వివరాలు తెలుసుకుందాం.

హైదరాబాద్ మహానగరం వేగంగా విస్తరిస్తున్న సంగతి తెలిసిందే. ఈ ప్రాంతంలో సొంతిల్లు కొనుగోలు చేయాలనుకుంటున్న వారి సంఖ్యా పెరుగుతోంది. దీంతో ప్రస్తుతం ఇళ్లకు మంచి డిమాండ్ ఉంది. హైదరాబాద్ ప్రాంతంలో ఇళ్ల రిజిస్ట్రేషన్లు పెరిగాయి. గత ఏడాది ఫిబ్రవరి నెలలో 5988 ట్రాన్సాభన్లు జరిగితే ఈ ఏడాది 2026 6179కి పెరిగాయి. ఇయర్ ఆన్ ఇయర్ ప్రాతిపాదికన చూసుకుంటే రెండు శాతం వృద్ధి నమోదైంది. ఈ ఏడాది 2026, జనవరి నెలలో 4686 యూనిట్లతో పోలిస్తే ఫిబ్రవరి నెల రిజిస్ట్రేషన్లు 32 శాతం పెరిగినట్లు ప్రముఖ రియల్ ఎస్టేట్ కన్సల్టెంట్ నైట్ ఫ్రాంక్ ఇండియా శుక్రవారం విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. హైదరాబాద్ రియల్ ఎస్టేట్‌లో ఇళ్ల ట్రాన్సాభన్లు ప్రైమరీ, సెకండరీ మార్కెట్లో జరుగుతుంటాయి. కొత్తగా నిర్మించిన ప్రాజెక్టుల్లో నేరుగా బిల్డర్ నుంచి కొనే మార్కెట్‌ను ప్రైమరీగా పరిగణిస్తారు. ఈ నివాసాలను తిరిగి అమ్మితే ఒక యజమాని నుంచి మరొక వ్యక్తి కొనుగోలు చేస్తారు. దీన్ని సెకండరీ మార్కెట్ గా గుర్తిస్తారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలతో పాటుగా సంగారెడ్డి జిల్లాలోని కొంత భాగం కూడా హైదరాబాద్ రియల్ ఎస్టేటే పరిధిలోకి వస్తుంది. ఫిబ్రవరి నెలలో మొత్తం 28 రోజులో అయినప్పటికీ రిజిస్ట్రేషన్లు ఎక్కువగా జరిగినట్లు నివేదిక పేర్కొంది. రిజిస్ట్రేషన్ ట్రాన్సాక్షన్లలో కోటి రూపాయలు అంత కంటే ఎక్కువ విలువైన ఇళ్ల వాటా 18 శాతంగా ఉన్నట్లు నివేదిక తెలిపింది. గత ఏడాదితో పోలిస్తే 6 శాతం పెరిగాయి. సగటు చదరపు అడుగు విలువ ఏడాది కాలంలో మేడ్చల్– మల్కాజిగిరి జిల్లాలో 3 శాతం, రంగారెడ్డి జిల్లాలో 6 శాతం, సంగారెడ్డి జిల్లాలో 7 శాతం మేర ధరలు పెరిగాయి. హైదరాబాద్ ఓఆర్ఆర్ లోపల సగటు చదరపు అడుగు రూ.4457 గా ఉంది. ఫిబ్రవరి నెలలో రూ.4139 కోట్ల విలువైన ట్రాన్సాక్షన్లు జరిగితే వాటిలో కోటి రూపాయలపై విలువ కలిగిన ఇళ్ల విలువే 48 శాతంగా ఉందిఅధిక విలువ ఉన్న నివాస లావాదేవీలు ఐటీ కేంద్రంగానే అధికంగా జరిగాయి. అత్యధికంగా 3 వేల చదరపు అడుగుల కంటే అధిక వైశాల్యం కలిగినవి ఉన్నాయి. విలువ పరంగా మొదటి నాలుగు ట్రాన్సాన్లు గమనిస్తే నార్సింగిలో ఒక్కో ఫ్లాట్ రిజిస్ట్రేషన్ విలువ రూ.8.90 కోట్లు నమోదైంది. ఆ తర్వాత గచ్చిబౌలిలో రూ.7.93 కోట్లు, రాయదుర్గంలో రూ.6.54 కోట్లు, షేక్ పేట్‌లో రూ.6.34 కోట్లతో ఒక్కో ఫ్లాట్ రిజిస్ట్రేషన్ జరిగింది.


నెలల వారీగా చూసుకుంటే హైదరాబాద్ నగరంలో జనవరిలో 2025లో 5464 రిజిస్ట్రేషన్లు జరగగా 2026లో 4686 ఇళ్లు అమ్ముడయ్యాయి. ఇక ఫిబ్రవరి నెలలో 2025లో 5988 యూనిట్లు రిజిస్టర్ కాగా అది ఫిబ్రవరి నెలలో 6179గా నమోదైందివిస్తీర్ణం పరంగా చూసుకుంటే 500 చదరపు అడుగు లోపు ఫ్లాట్లు రిజిస్ట్రేషన్లు 3 శాతం పెరిగాయి, 501–1000 చ.అ.లోపు ఇళ్లు 15 శాతం, 1001–2000లోపు ఇళ్లు 66 శాతం, 2001–3000 చ.అ.లోపు ఇళ్లు 13 శాతం, 3000 పైన ఇళ్లకు 3 శాతం రిజిస్ట్రేషన్లు పెరిగాయి. జిల్లాల వారీగా చూస్తే హైదరాబాద్ నెలలో 14 శాతం, మేడ్చల్–మల్కాజిగిరిలో 45 శాతం, రంగారెడ్డిలో 41 శాతం ఇళ్ల రిజిస్ట్రేషన్లు నమోదయ్యాయి.

# రావిపూడి అనిల్ తో నవీన్ సినిమా ఫైట్




ఒక సినిమా తీసి సక్సెస్ ని సాధించాలంటే చాలా కష్టంతో కూడుకున్న పని ఎందుకంటే ఆ సినిమా కథ ఏ జానర్ కి చెందిందిఆ సినిమాను ప్రేక్షకుడికి నచ్చేట్టుగా ఎలా చేయాలి అని దర్శకుడు అనునిత్యం మథనపడుతూ ఒక బెస్ట్ ప్రొడక్ట్ ఇవ్వడానికి తీవ్రమైన ప్రయత్నం చేస్తాడు. ఇక ఇలాంటి సందర్భంలోనే ప్రస్తుతం నవీన్ పోలిశెట్టి లాంటి యంగ్ హీరో సైతం ఒక బెస్ట్ సినిమాను ప్రేక్షకులకు అందించడానికి తీవ్రమైన ప్రయత్నం చేస్తున్నాడు. ఈయన సినిమా సినిమాకిమధ్య చాలా ఎక్కువ గ్యాప్ తీసుకుంటాడు. తక్కువ సినిమాలు చేసిన కూడా ప్రేక్షకుడికి నచ్చే సినిమాలు చేయాలనే ఆయన ముందుకు సాగుతున్నాడు. 'ఏజెంట్ సాయి శ్రీనివాస్ ఆత్రేయ', 'జాతి రత్నాలు', 'మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి' లాంటి సినిమాలతో మంచి గుర్తింపును సంపాదించుకున్నాడు. ఇప్పుడు 'అనగనగా ఒక రాజు' అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతున్నాడు. సంక్రాంతి కానుకగా జనవరి 14వ తేదీన ఈ సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు. ఇక ఇలాంటి క్రమంలోనే దసర పండుగను పురస్కరించుకొని అనగన గా ఒక రాజు సినిమాకు సంబంధించిన ప్రమోషన్స్ ని చేపట్టారు. నవీన్ పోలిశెట్టి గోదారి గట్టున నడుచుకుంటూ వెళ్తుంటే కొంతమంది ప్రేక్షకులు అతన్ని కలిసి ఏం బాబు ఇలా వెళ్తున్నావు నీ ఫేస్ బ్రైట్‌గా వెలిగిపోతుంది అని అడగగా, మన సినిమా గురించి మీకు తెలుసు కదా అని నవీన్ పోలిశెట్టి అడుగుతాడు. వాళ్లు మాకెందుకు తెలియదు 'అనగనగా ఒక రాజు' అంటూ సినిమా టైటిల్ ని చెప్పేసారు. సినిమా కోసం మేమంతా వెయిట్ చేస్తున్నామంటూ వాళ్ళు చెప్పిన మాటలతో ఇంప్రెస్ అయిన నవీన్ పోలిశెట్టి వాళ్ళందరికి టికెట్లనుఫ్రీగా ఇస్తున్నాను అంటూ ప్రకటించారు. దాంతో తనసినిమాని చాలా డిఫరెంట్ వేలో ప్రజెంట్ చేస్తున్నాడంటూ అలాగే ప్రమోషన్స్ భారీ లెవెల్లో చేస్తున్నాడు అంటూ సోషల్ మీడియా లో కొన్ని కథనలైతే వెలువడుతున్నాయి. ఇక ఇంతకుముందు అనిల్ రావిపూడి లాంటి దర్శకుడు సైతం 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాకు భారీగా ప్రమోషన్స్ చేపట్టి సినిమాను జనాల్లోకి తీసుకెళ్లి సూపర్ సక్సెస్ ని సాధించాడు. ఇప్పుడు ఈ సినిమాని సైతం ప్రేక్షకుల్లోకి తీసుకెళ్లడానికి విపరీతమైన ప్రయత్నాలు చేస్తున్నాడు. ఇక ఈ క్రమంలోనే నవీన్ పోలిశెట్టి లాంటి యంగ్ హీరో సైతం అనిల్ రావిపూడి కి గట్టిపోటీ ఇస్తు ప్రమోషన్స్ చేపట్టడం అనేది నిజంగా చాలా గొప్ప విషయం అంటూ చాలా మంది సినిమా మేధావులు సైతం వాళ్ళ అభిప్రాయాలను తెలియజేస్తుండటం విశేషం

# వి. శాంతారామ్ బయోపిక్‌లో హీరోయిన్‌గా తమన్నా..



భారతీయ సినిమా చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన పేరు, సుప్రసిద్ధ దర్శకుడు, నటుడు, నిర్మాత అయిన దిగ్గజ చలనచిత్రకారుడు వి. శాంతారామ్ జీవితం ఇప్పుడు వెండితెరపై ఆవిష్కృతం కానుంది. ఆయన అద్భుతమైన సినీ ప్రయాణం ఆధారంగా బాలీవుడ్‌లో ఒక భారీ బయోపిక్ నిర్మాణానికి రంగం సిద్ధమైంది. ఈ బయోగ్రాఫికల్ డ్రామాకు ఆయన పేరునే 'వి. శాంతారామ్'గా ఖరారు చేశారు మేకర్స్. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌లో టైటిల్ పాత్ర (వి. శాంతారామ్ పాత్ర)లో ప్రముఖ బాలీవుడ్ యువ నటుడు సిద్ధాంత్ చతుర్వేది నటించబోతుండగా.. అభిజీత్ శిరీష్ దేశ్‌పాండే దర్శకత్వం వహించనున్నారు. ఇప్పటికే మూవీ నుంచి సిద్ధాంత్‌చతుర్వేది ఫస్ట్ లుక్‌ని విడుదల చిత్రబృందం తాజాగా క థానాయికను పరిచయం చేసింది. ఈసినిమాలోహీరోయిన్‌గా తమ న్నానటించబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భం గా తమన్నా భాటియా ఫస్ట్‌లుక్‌ని చిత్రబృందం విడుదల చేసింది.

ఈ బయోపిక్‌ను రాహుల్ కిరణ్ శాంతారామ్, సుభాష్ కాలే మరియు సరిత అశ్విన్ వర్దే సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రం వి. శాంతారామ్ యొక్క అద్భుతమైన సినీ ప్రయాణాన్ని చూపించనుంది. సైలెంట్ యుగం (మూకీ సినిమాల కాలం) నుంచి టాకీలు (శబ్దంతో కూడిన సినిమాలు) ఆపై కలర్ సినిమా యుగం వరకు ఆయన చేసిన కృషి, దర్శకుడిగా, నిర్మాతగా ఆయన ఘనమైన ప్రస్థానాన్ని ఈ చిత్రం తెరకెక్కించనుంది.

శాంతారామ్ సినీ ప్రస్థానం: 1901నవంబర్ 18, 1901లో మహారాష్ట్రలోనికోల్హాపూర్‌లో జన్మించిన వి.శాంతారామ్ 1921లో నటుడిగా వెండితెరపై అడుగుపెట్టాడు. అనంతరం నటనతో పాటు మొత్తం 55కి పైగా సినిమాలకు దర్శకత్వం వహించాడు. ప్రభాత్ ఫిల్మ్ కంపెనీ (1929), రాజ్‌కమల్ కళామందిర్ (1942) లాంటి సంస్థలు స్థాపించి 92 సినిమాలకు పైగా నిర్మాతగా వ్యవహరించాడు. శాంతారామ్ సేవలను గుర్తించిన భారత ప్రభుత్వం అతడిని దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు (1985), పద్మవిభూషణ్ (1992 మరణానంతరం) లతో సత్కరించింది.

# అందాన్ని తప్పించుకుని తిరుగుతున్న అదృష్టం!



ఇప్పుడంటే రాన్రాను తెరపై కథానాయికలకు చోటు లేకుండా పోతోందిగానీ, ఒకప్పుడు ముగ్గురేసి హీరోయిన్స్ సందడి చేసిన సినిమాలు ఉన్నాయి. ఆ ముగ్గురి వైపు నుంచి చూపించలేని గ్లామర్ ను కొసరు వేయడానికి ఓ ఐటమ్ గాళ్ కావలసి వచ్చేది. ఎందుకంటే సినిమాకి కథాకథనాలు ఎంత అవసరమో, గ్లామర్ కూడా అంతే అవసరమని భావించేవారు. వాళ్ల అభిప్రాయం సరైనదేనని మాస్ ఆడియన్స్ నిరూపించేవారు.అయితే ఆ మధ్య కాలంలో ఓ అందాల హీరోయిన్ తెరపై తెల్ల కలువలా విరిసింది. విశాలమైన కళ్లతో .. విరుగుడు లేని చూపులతో కుర్రకారు ప్రేక్షకులకు కునుకు లేకుండా చేసింది. చక్కని కనుముక్కుతీరుతో వెండితెరకు వెలుగు తీసుకొచ్చిన బ్యూటీగా ఆమెను గురించి చెప్పుకున్నారు. ఆ సుందరి పేరే అనూ ఇమ్మాన్యుయేల్. అనూ లోని ప్రత్యేకమైన ఆకర్షణ ఆమెకి వరుస అవకాశాలు దక్కేలా చేశాయి. దాంతో ఈ బ్యూటీ ఒక రేంజ్ లో దూసుకెళ్లడం ఖాయమని అంతా అనుకున్నారు.

నాని 'మజ్ను'తో ఎంట్రీ ఇచ్చిన ఈ సుందరి, 'అజ్ఞాతవాసి' .. 'నా పేరు సూర్య' సినిమాలతో టాప్ హీరోయిన్ కేటగిరీలోకి వెళ్లిపోతుందని అభిమానులు అనుకున్నారు. కానీ ఆ సినిమాలు మాత్రమే కాదు, ఆ తరువాత చేసినవి కూడా సరిగ్గా ఆడలేదు. ఇప్పుడు కొత్త ప్రాజెక్టులకు సంబంధించి ఈ కోల కళ్ల భామ పేరు ఎక్కడా వినిపించడం లేదు. అదృష్టం ఎదురుపడితే అమ్మడు తప్పుకుపోయిందా? లేదంటే అదృష్టమే తప్పించుకుని పోయిందా? అనేదే అభిమానులకు అర్థం కానీ ప్రశ్నగా మిగిలిపోయింది.

# పూరి సేతుపతి ప్రాజెక్ట్‌లో రాధికా ఆప్టే




టాలీవుడ్ అగ్ర దర్శకుడు పూరి జగన్నాథ్ ప్రస్తుతం తమిళ నటుడు విజయ్ సేతుపతితో ఒక సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. పూరి సేతుపతి అంటూ ఈ ప్రాజెక్ట్ రాబోతుండగా.. 'పూరి కనెక్ట్స్' బ్యానర్ ఈ సినిమాను నిర్మిస్తుంది. ఈ ప్రాజెక్ట్‌లో బాలీవుడ్ నటి టబు ముఖ్య పాత్రలో నటించ బోతున్నట్లు ఇప్పటికే చిత్రబృందం వెల్లడించిం ది. అయితే తాజాగా ఈ ప్రాజెక్ట్‌కి సంబంధిం చి మరో కథానాయిక పేరు వినిపిస్తుంది. ఈ మూవీలో బాలీవుడ్ కథానాయిక రాధికా ఆప్టే నటించబోతున్నట్లు వార్తలు వస్తున్నా యి. అయితే రాధికా విజయ్‌కి జోడిగా నటిస్తుందా లేదా విలన్ పాత్రలో నటిస్తుందా తెలియాల్సి ఉంది. దర్శకుడు పూరి జగన్నాథ్, నటి చార్మి కౌర్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మిస్తుండగా.. ఈ చిత్రంలో విజయ్ సేతుపతిని ఇంతకు ముందెన్నడూ చూడని పాత్రలో చూపించనున్నట్లు పూరి జగన్నాథ్ ప్రకటించారు. ఈ సినిమా షూటింగ్ ఈ ఏడాది జూన్‌లో ప్రారంభమవుతుందని సమాచారం. 12లో ధోని చిత్రంతో తమిళంలోకి అడుగుపెట్టిన రాధికా ఆప్టే ఆ తర్వాత కబాలి, బాలకృష్ణ లెజెండ్ సినిమాలతో మంచి గుర్తింపు తెచ్చుకుంది.

# ఇక ఆషికా రంగనాథ్ ను ఆపడం కష్టమే!



వెండితెరపై వెలుగు రేఖలా తళుక్కున మెరిసే కథానాయికలు కొందరైతే, వెన్నెల ధారలా తెరపై నుంచి జారిపోయి ప్రేక్షకుల గుండె గదుల్లోకి చేరిపోయే కథానాయికలు మరికొందరు. అందం .. ఆకర్షణతో పాటు నాజూకుతనంతో ఆకట్టుకునే అలాంటి కథానాయికల జాబితాలో ఆషికా రంగనాథ్ ఒకరుగా కనిపిస్తారు. ఆషికా అంటే ఆకాశం నుంచి జారిపోయిన అందాల చందమామ అనే విషయం ఆడియన్స్ కి తొలి సినిమాతోనే అర్థమైపోయింది. 'అమిగోస్' సినిమాతో తెలుగు తెరకి పరిచయమైన ఈ తమలపాకు లాంటి అమ్మాయి, ఆ తరువాత 'నా సామిరంగ' సినిమాతో భారీ విజయాన్ని అందుకుంది. ఈ సినిమాకి ఆమె గ్లామర్ ప్రత్యేకమైన ఆకర్షణగా నిలిచింది. దాంతో ఆ సినిమాకి వెళ్లిన వాళ్లంతా థియేటర్లలో తమ మనసులు పారేసుకునే బయటికి వచ్చారు. ఇక ఈ సుందరి ఇక్కడ వరుసబెట్టి సినిమాలు చేయడం ఖాయమని అనుకున్నారు .. కానీ అలా జరగలేదు. ఆషికా ఆచితూచి కథలను ఎంచుకోవడమే ఇందుకు కారణమని అనుకోవాలి. ప్రస్తుతం ఆమె తెలుగులో 'విశ్వంభర' .. తమిళంలో 'సర్దార్ 2' .. కన్నడలో 'గత వైభవ' సినిమాలతో బిజీగా ఉంది. ఈ కన్నడ సినిమా వచ్చేనెల 14వ తేదీన థియేటర్లకు రానుంది. ఇక 'సర్దార్ 2'.. 'విశ్వంభర' కూడా భారీ అంచనాలు ఉన్న ప్రాజెక్టులే. ఈ సినిమాలు హిట్ కొడితే ఇక ఆషికను ఆపడం కష్టమేననే టాక్ బలంగా వినిపిస్తోంది. సీనియర్ స్టార్ హీరోల సరసన ఆమె బిజీగా కావడం ఖాయమేనని అంటున్నారు. చూడాలి మరి ఏం జరుగుతుందో.

# ఫ్యాన్స్‌కి గుడ్ న్యూస్ చెప్పిన పూజా హెగ్డే..



ఒకప్పుడు టాలీవుడ్ టాప్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగిన పూజా హెగ్డే ఆ తర్వాత తెలుగులో అంతగా అవకాశాలని అందిపుచ్చుకోలేకపోయింది. దాదాపు స్టార్ హీరోలందరితో కలిసి నటించిన పూజా హెగ్డేకి ఇటీవలి కాలంలో టాలీవుడ్ ఆఫర్స్ లేవు. పూజా తెలుగులో సినిమా చేయక మూడేళ్లు అవుతుంది. పూజా హెగ్డేకి డీజే దువ్వాడ జగన్నాథం సినిమా మంచి గుర్తింపు తీసుకు రాగా, ఆ తర్వాత అల వైకుంఠపురములో అద్భుతంగా నటించి బుట్టబొమ్మగా అందరి మనసులలో నిలిచింది. పూజా నటించిన అరవిందసమేత వీరరాఘవ, మహర్షి లాంటి చిత్రాలు హిట్స్ కావడంతో పూజా టాలీవుడ్ టాప్ హీరోయిన్స్‌లో ఒకరిగా మారింది. అయితే మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ తర్వాత పూజా హెగ్డేకి ఒక్క హిట్ రాలేదు. రాధే శ్యామ్, ఆచార్య నిరాశ పరచగా డబ్బింగ్ మూవీ బీస్ట్ తో పాటు హిందీ సినిమాలు సర్కస్, కిసీకా భాయ్ కిసీకా జాన్, దేవా సినిమాలు కూడా బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టాయి.

Printed by Published by KANDADI MAHENDER REDDY on behalf of KANDADI MAHENDER REDDY,
Printed at and Published at Flat no.101, Ushodaya Towers, IDA Jeedimetla, Quthbullapur editor KANDADI MAHENDER REDDY.